K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 185, పేజీలు - 08 సోమవారం, అక్టోబర్ 02, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## మేనిఫెస్టోతో మ్యాజిక్ చేయనున్న బీఆర్ఎస్

### - హింట్ ఇచ్చిన హరీష్.?



**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో గెలుపే లక్ష్యంగా పార్టీలు పావులు కదుపుతున్నాయి. ముచ్చటగా మూడోసారి అధికారంలో రావడమే లక్ష్యంగా గులాబీ బాస్ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్ని రకాల ప్రయత్నాలు చేయాలో అన్ని చేసేస్తున్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా పార్టీలు వదులుకోవడం లేదు. ఓటర్ల కటాక్షం కోసం ఇప్పటి నుంచే వరాలు కురిపిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే హామీల మీద హామీలిచ్చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలతో మేనిఫెస్టోను ప్రకటించేసింది. హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తోంది. గ్రామాల్లోకి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటోంది.

**కాంగ్రెస్, బిజేపీలకు షాకిచ్చేలా**

కాంగ్రెస్, బిజేపీలకు షాకిచ్చేలా గులాబీ పార్టీ వ్యూహాలు రూపొందిస్తోంది. ప్రత్యర్థులు ఊహించని విధంగా కొత్త పథకాలను తీసుకొస్తున్నట్లు మంత్రి హరీశ్ రావు హింటిచ్చారు. తెలంగాణ ప్రజలకు త్వరలోనే సీఎం కేసీఆర్ మరిన్ని శుభవార్తలు చెబుతారని వెల్లడించారు. హరీశ్ రావు వ్యాఖ్యలు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర ప్రజలు అబ్బురపడేలా పథకాలు వస్తాయని ప్రకటించడంతో ఎలాంటి పథకాలు తీసుకొస్తారు.? ఎంత నిధులు ఖర్చు చేస్తారు.? కొన్ని సామాజిక వర్గాలకే పరిమితమా.? లేదంటే సబ్బండ వర్గాలను ఆకర్షించేలా స్కీమ్ లు ఉంటాయా అన్న చర్చ మొదలైంది. కొత్త పథకాలు తీసుకొస్తే ఎన్నికల అయ్యేంత వరకే అమలు చేస్తారా.? కంటిన్యూగా అమలు చేస్తారా అన్న ప్రశ్నలు వస్తున్నాయి.

**మహిళలు, ఉద్యోగులే టార్గెట్**

ఉచిత కరెంట్, రైతుబంధు, ఫించన్ పెంపు, ఆడ పిల్ల పెళ్లికి రూ. 1లక్ష రూపాయలు కళ్యాణ లక్ష్మీ,

6లో ▶

## ఆరోపణలు కాదు ఆధారాలు చూపండి

- కెనడా లక్ష్యంగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- నిజ్జర్ హత్యపై ఆరోపణలు కాదు ఆధారాలు చూపాలని డిమాండ్
- ఉగ్రవాదంపై కెనడా అనుసరిస్తున్న విధానమే కారణమని మండిపాటు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్, కెనడాల మధ్య దౌత్య పరంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనకాల భారత ఏజెంట్ల హస్తం ఉందన్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలతో ఈ వివాదం రాజుకుంది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు, రెండు దేశాల మధ్య మాటల యుద్ధంతో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే కెనడా చేస్తున్న అసత్య ఆరోపణలకు సంబంధించి ఎప్పటికప్పుడు భారత్ గట్టిగా కౌంటర్ ఇస్తూనే ఉంది. ఈ క్రమంలోనే కెనడాకు భారత విదేశాంగ మంత్రి జై శంకర్ సవాల్ విసిరారు. నిజ్జర్

6లో ▶

## టీఎస్‌పీఎస్సీని ఎందుకు రద్దు చేయలేదు.?

### - కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సూటిప్రశ్న



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రూప్-1లో చోటుచేసుకున్న పొరపాట్లు వల్ల మళ్లీ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. టీఎస్‌పీఎస్సీ తప్పిదాల వల్లే గ్రూప్-1 పరీక్షలను మళ్లీ నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించడం చేతకాని ప్రభుత్వం అధికారంలోకి ఉందని విమర్శలు కురిపిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, వైఎస్సార్‌టీపీతో పాటు మిగతా పార్టీలన్నీ బీఆర్ఎస్ సర్కార్‌ను తప్పుబడుతున్నాయి. టీఎస్‌పీఎస్సీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని, ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శలు కురిపిస్తున్నారు. ఆదివారం టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనపై సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిరుద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. పరీక్షలు కూడా నిర్వహించడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు.

6లో ▶

## చంద్రబాబు అరెస్ట్‌పై నిరసన

### - నేడు ఢిల్లీలో లోకేష్ ఒక్క రోజు నిరాహారదీక్ష

- గాంధీ జయంతి సందర్భంగా జైలులో చంద్రబాబు, రాజమహేంద్రవరంలో భువనేశ్వరి నిరసన దీక్ష
- సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు చేపట్టాలని అచ్చెన్నాయుడి పిలుపు
- నేడు సాయంత్రం 7 గంటలకు ఐదు నిమిషాలపాటు లైట్లు ఆర్పేసి కొవ్వొత్తులతో నిరసన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ నేతలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏపీతో పాటు పలుచోట్ల నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా నేడు గాంధీ జయంతి సందర్భంగా టీడీపీ నేతలు కొందరు ఒక్క రోజు నిరహార దీక్షకు సిద్ధమవుతున్నారు. రాజమండ్రి జైలులో

6లో ▶

## ఈసారి కురుక్షేత్రమే

- ఉమ్మడి కృష్ణా జిల్లాలో వారాహి విజయయాత్ర
- అవనిగడ్డలో భారీ బహిరంగ సభకు హాజరైన పవన్ కల్యాణ్
- 100 మందికి పైగా ఉన్న వైసీపీ వాళ్లే కౌరవులని విమర్శలు
- ఈసారి జనసేన-టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని వెల్లడి



**కృష్ణా (ప్రశ్న న్యూస్)** నాపై కేసులు పెడతామంటున్నారని పెట్టుకో జగన్ అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీరు ఓడిపోవడం ఖాయం మేము అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా అవనిగడ్డలో జరిగిన వారాహి విజయయాత్ర బహిరంగ సభలో పవన్ మాట్లాడుతూ కురుక్షేత్రం అంటే కురుక్షేత్రమేనన్నారు. 2018 నుంచి ఉద్యోగాలు లేవని పాదయాత్రలో ఇవ్వని హామీలు లేవని పవన్ కల్యాణ్ దుయ్యబట్టారు. 2018 నుంచి డీఎస్సీ ప్రకటన రాలేదని, డీఎస్సీ కోచింగ్‌కు అవనిగడ్డ ప్రధాన కేంద్రమన్నారు. ఈసారి ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధమని జగన్ అంటున్నారని కురుక్షేత్ర యుద్ధంలో మేం పాండవులం, మీరు కౌరవులని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మెగా డీఎస్సీ కోరుకుంటున్న అందరికీ తాము అండగా వుంటామని ఆయన హామీ ఇచ్చారు. 30 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వున్నాయని పవన్ తెలిపారు. డీఎస్సీ వేస్తామని జగన్ హామీ ఇచ్చారని పోలీస్ ఉద్యోగి కష్టనష్టాలు తనకు బాగా తెలుసునని జనసేనానని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల రుణం తీర్చుకుంటామని ఈ పదేళ్లలో జనసేన పార్టీ అనేక దెబ్బలు తిందని పవన్ చెప్పారు. ఆశయాలు, విలువల కోసం తాము పార్టీని నడుపుతున్నామని ఆయన తెలిపారు. యువత భవిష్యత్తు బాగుండాలని

6లో ▶

## తెలంగాణలో వచ్చేది 'చెప్పింది చేసే ప్రభుత్వమే'

- మహబూబ్ నగర్ సభలో మోదీ ప్రసంగం
- వర్సిటీకి భూమి ఇవ్వడానికి ఐదేళ్లు జాప్యం చేశారన్న మోదీ
- తెలంగాణ ప్రభుత్వానికి గిరిజనులపై ప్రేమ లేదని విమర్శలు
- తెలంగాణ ప్రభుత్వ స్టీరింగ్ వేరే వాళ్ల చేతుల్లో ఉందని వ్యంగ్యం



**మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అభివృద్ధిని రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను మోదీ టార్గెట్ చేశారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పలు ఆరోపణలు చేశారు మోదీ. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఈ రోజు నిద్రపట్టదంటూ తనదైన శైలిలో చురకలంటించారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఎవరు నడుపుతున్నారో అందిరికీ తెలుసంటూ సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ కారు స్టీరింగ్ మరో పార్టీ చేతిలో ఉందన్నారు. కాగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజాస్వామ్యాన్ని కుటుంబస్వామ్యంగా మార్చుతున్నారని విమర్శించారు. కరప్షన్, కమిషనే రెండు పార్టీల సిద్ధాంతమని చెప్పుకొచ్చారు. రాజకీయల పార్టీలను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా మార్చేశారన్నారు. పార్టీ అధ్యక్షుడి నుంచి అన్ని పదవుల్లోనూ కుటుంబ సభ్యులే ఉంటారని వివరించారు. పెద్ద పోస్టుల్లో కుటుంబ సభ్యులు ఉంటారని తమ అవసరాల కోసం కొన్ని పోస్టుల్లో మాత్రం బయటి వాళ్లు ఉంటారని పేర్కొన్నారు. కానీ బీజేపీ మాత్రం సామాన్యుల గురించే ఆలోచిస్తుందంటూ చెప్పుకొట్టారు మోదీ. సామాన్యుల మెరుగైన జీవన ప్రమాణాల గురించి బీజేపీ ఆలోచిస్తుందన్నారు. తెలంగాణలో రోజు రోజుకు బీజేపీ ఆదరణ పెరుగుతోందన్నారు మోదీ. నాలుగేళ్లలో తెలంగాణలో బీజేపీని బలోపేతం చేశారు. అందుకు రాష్ట్రంలో జరిగిన అన్ని ఎన్నికల్లో వస్తున్న ఫలితాలే నిదర్శనమయ్యారు. మోదీ ఇచ్చే గ్యారెంటీలపై తెలంగాణ ప్రజలకు భరోసా ఉందన్నారు. మోదీ హామీ ఇచ్చారంటే నెరవేర్చుతారన్న నమ్మకం తెలంగాణ ప్రజల్లో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో బీజేపీ రావాలని ప్రజలు

6లో ▶



## నమో అంటే నమ్మించి మోసం చేయడం

### - ప్రధాని వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్

- ప్రాజెక్టులపై మోదీ చెప్పినవన్నీ అబద్ధాలేనన్న కేటీఆర్
- ఓట్ల కోసం చెప్పే మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరని స్పష్టీకరణ
- అదానీ చేతిలో బీజేపీ స్టీరింగ్ అని వ్యంగ్యం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహబూబ్ నగర్ లో నిర్వహించిన ప్రజా గర్జన సభలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. నమో అంటే నమ్మించి మోసం చేయడం అని తెలంగాణ ప్రజలకు తెలుసు అని, అదానీ చేతిలో బీజేపీ స్టీరింగ్ ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు రైతు బంధు ఇచ్చిన ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. నిజంగా మీరు ప్రధాని అయితే వెంటనే మీ వ్యాఖ్యలు

6లో ▶

## షర్మిలకు కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు.?

### - అసలు ఏం జరుగుతోంది?



6లో ▶

## దేశంలోనే తొలి సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ ప్రారంభం

- హైదరాబాదు అవుటర్ రింగ్ రోడ్డుపై సైక్లింగ్ ట్రాక్
- అత్యాధునిక సౌకర్యాలతో 23 కి.మీ మేర ట్రాక్ నిర్మాణం
- ఇలాంటిది మొదట దక్షిణ కొరియాలో ఏర్పాటు చేశారన్న కేటీఆర్
- పూర్తిగా అధ్యయనం చేశాక హైదరాబాదులో ట్రాక్ నిర్మించామని వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డులో హెచ్ఎండీఏ నిర్మించిన సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ ను తెలంగాణ మంత్రి కేటీఆర్ ఈ సాయంత్రం ప్రారంభించారు. హెల్త్ వే కార్యాచరణలో భాగంగా 23 కిలోమీటర్ల మేర ఈ సైక్లింగ్ ట్రాక్ ను

6లో ▶

## గగనతలంలో గందరగోళం

- విమాన ప్రయాణానికి నేవిగేషన్ వ్యవస్థ కీలకం
- జీపీఎస్ స్పూఫింగ్‌కు జరిగినట్లు అనుమానాలు
- ఇరాన్ గగనతలంలో అనూహ్య పరిణామాలు
- జీపీఎస్ తప్పుడు సంకేతాలతో పైలట్లు అయోమయం
- ఇరాన్ గగనతలం పైనుంచి వెళుతుండగా సమస్య
- తాము ఎక్కడ ఉన్నామంటూ ఏటీసీ అధికారులను ప్రశ్నించిన పైలట్లు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కొత్త ప్రదేశానికి వెళ్లాలంటే ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికత సాయం తీసుకుంటాం. మనం వెళ్లాల్సిన గమ్యాన్ని జీపీఎస్ తప్పుగా చూపిస్తే ఇబ్బందులు తప్పవు. ఆ పరిస్థితిలో కనిపించే వారినల్లా అడుగుతూ గమ్యం చేరుకుంటాం. మరి నేవిగేషన్ వ్యవస్థపై ఆధారపడి గాల్లో ఎగిరే విమానాలు తప్పుడు సంకేతాలు అంది దారి తప్పితే ఏం జరుగుతుందని ఎప్పుడైనా ఊహించారా? కానీ, అదే జరిగింది. జీపీఎస్ తప్పుడు సంకేతాలతో ఒకటి రెండు కాదు ఏకంగా 20 విమానాలు ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండు వారాల వ్యవధిలో 20 విమానాలు జీపీఎస్ తప్పుడు సంకేతాలతో గందరగోళానికి

6లో ▶

# పరిసరాల పరిరక్షణే - వ్యక్తిగత ఆరోగ్య రక్ష

- పరిశుభ్రమైన పట్టణంగా గూడూరు ను తీర్చిదిద్దుకోవాలి
- అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ఇదే స్పూర్తిని కొనసాగించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛమైన, పరిశు భ్రమైన పట్టణంగా గూడూరు ని తీర్చిదిద్దుకోవాలని గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు ఆదివారం ఉదయం గూడూరు అర్బన్ మండలం నరసింగరావుపేటలో స్వచ్ఛతా హి సేవ... ఏక్ గంట శ్రమదాన్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ మండలాధ్యక్షులు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో, జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజు వరకు స్వచ్ఛతా హి సేవ కు సంబంధించిన వివిధ కార్యక్రమాల ఏర్పాటుతో నిర్వహిస్తున్నారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛత హి సేవ ఒక గంట శ్రమదాన కార్యక్రమంలో అందరూ పాల్గొని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. జీవితంలో ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వ్యర్థాలను వేరు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమం జరుగుతోందని వారికి సమయానికి చెత్తను సేకరించి అందించగలిగితే ప్రతి గ్రామము, పట్టణము స్వచ్ఛంగా తయారవుతుందని తెలిపారు. అప్పుడే గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ భారతావని ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఇది ఒకరోజు చేసి మరచిపోరాదని, ఇదే స్పూర్తిని కొనసాగించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛమైన పరిశుభ్రమైన గూడూరు ను తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం గూడూరు రెండో పట్టణంలోని నరసింహారావు పేట లో బిజెపి నాయుకులతో కలిసి ఒక గంట పాటు చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రధాన కార్యదర్శి కే నరేంద్ర, ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, కే భార్గవ నాయుడు, వెంకట శివ ఆరూష్ చౌదరి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మా అధినేతపవన్ కళ్యాణ్ మాకు నేర్పింది ప్రజాసేవే

- జనసేనతిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడుతీగల చంద్రశేఖర్.
- ఒకరి రక్తదానంతో ముగ్గురికి ప్రాణదానం
- యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి
- రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ పాదాభివందనం
- అతిధులు ఘన సత్కారం, రక్తదాతలకు ప్రశంసాపత్రాల అందజేత.
- అధిక సభ్యత్వాలు చేసిన రౌతు శివకుమార్, రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన మహేష్ బాబులకు అభినందన.
- రక్తదానంపై అవగాహన కల్పించిన ఇండియన్ రెడ్ క్రాస్ సిబ్బంది.
- రౌతు శివకుమార్ సహకారంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నాం
- కొప్పోలు మహేష్ బాబు.



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ తమకు ప్రజాసేవ, పరోపకారమే నేర్పారని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని ఆ పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ అన్నారు. తిరుపతి జిల్లా వాకాడు మండలం దుగరాజపట్నం గ్రామంలో సోమవారం అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం, అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని జేఎస్పీ వాకాడు మండల అధ్యక్షుడు రౌతు శివ కుమార్ సమక్షంలో కొప్పోలు మహేష్ బాబు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. తీగల చంద్రశేఖర్ విశిష్ట అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన యువకులను అభినందించారు.ఈ సందర్భంగా తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ.అన్ని దానాల కన్నా గొప్పది రక్తదానమని అన్నారు. రక్తదానం పట్ల అపోహలు వీడాలని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయొచ్చని, ఎటువంటి నష్టం లేదని తెలిపారు. ఒక్కసారి రక్త దానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. తల్లి జన్మనిస్తే అత్యవసర సమయంలో పవన్ కళ్యాణ్ అభిమానులు పునర్జన్మనిస్తున్నారని కొనియాడారు. యువత చెడు వ్యసనాలు జోలికి పోకుండా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.ఈ సందర్భంగా రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ పాదాభివందనం అని చంద్రశేఖర్ అన్నారు. సమాజం పట్ల సేవా దృక్పథంతో ముందుకెళ్తున్న జనసైనికులను అభినందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది రక్తదానంపై అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు అతిధులు, రక్తదాతలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వాకాడు మండలంలో జనసేన సభ్యత్వాలు లక్ష్యానికి మించి అధిక సంఖ్యలో చేసినందుకు గాను జేఎస్పీ వాకాడు మండల అధ్యక్షుడు రౌతు శివకుమార్ ను తీగల చంద్రశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. రౌతు శివకుమార్ చేతుల మీదుగా రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో చిట్టమూరు అధ్యక్షులు క్రాంతి, అక్బర్ కుమార్, ఇంద్ర వర్ధన్, మారుబోయిన కార్తీక్, కలవకూరి శ్రీనివాసులు, ముంగమూరి అఖిల్ యాదవ్ ముంగమూరి సుధీర్ యాదవ్ కొనిగేటి చరణ్, కొప్పోలు సుమన్, ముంగమూరి అశోక్ యాదవ్, అల్లం గుణశేఖర్, తోగోరు వేణు పెద్దఎత్తున యువకులు పాల్గొన్నారు.

# మోడీ ఇచ్చిన వరం గిరిజన విశ్వవిద్యాలయం



సీతాఫలమండి(ప్రశ్న న్యూస్) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో వరంగల్ జిల్లాలోని మేడారం సమ్మక్క సారక్కల పేరుమీద గిరిజన విశ్వవిద్యాలయాన్ని భారత ప్రధాన మంత్రి ప్రకటించిన సందర్భంగా ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో దిలీప్ నాయక ఆధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ స్థానికులకు మిఠాయి పంచుతూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ నగరపు శ్యామ్. యాదగిరి పంపరి. సాయి దత్తు తదితరులు పాల్గొన్నారు.

# మాటకు కట్టుబడి ఉండేది బిజెపి మాత్రమే

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి - పసుపు బోర్డు ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం పట్ల జగిత్యాలలో సంబరాలు





**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** పసుపు బోర్డ్ ప్రకటించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కి నిజామాబాద్ ఎంపీ అరవింద్ చిత్రపటానికి పసుపు నీళ్లతో అభిషేకం చేసి బాణాసంచా కాల్చడం జరిగింది.ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది కేవలం బిజెపి మాత్రమేనని, బీఆర్ఎస్ మాదిరిగా మాటలు మార్చే ప్రభుత్వం కాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణిప్రవీణ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటనలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటన చేయడం పట్ల జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి , బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. పీఎం మోదీ, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ చిత్రపటాలకు పసుపు నీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతూ పసుపును ఆహార పదార్థాల్లోనే కాకుండా చర్మ సౌందర్య సాధనాలు, రంగుల పరిశ్రమలు, పరిమళ ద్రవ్యాల తయారీలో వినియోగిస్తున్నారని, దీంతో దీనికి అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉండేదన్నారు. ఒకప్పుడు బంగారంతో పోటీపడింది కూడా పసుపే అని, కానీ, రైతుల ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వం తాజాగా స్పందించిందన్నారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, దానిని త్వరలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభిస్తారని ప్రకటించడంతో అన్నదాతల్లో ఆశలు రేకెత్తుతున్నాయన్నారు. జగిత్యాల జిల్లాలో ప్రధాన పంట పసుపు అని, కొన్నేళ్లుగా సాగు పెట్టుబడి కూడా రావడం లేదన్నారు. అయితే పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు ఉత్పత్తులను నేరుగా ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉంటుందని, దీని ద్వారా గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి పలు ఉప ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా అధిక ధర పలికే అవకాశం ఉంటుందన్నారు. మార్కెట్లో ధర లేనప్పుడు బోర్డు నేరుగా కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని, పంట నిల్వకు కోల్డ్ స్టోరేజీలు కూడా ఏర్పాటు చేయవచ్చన్నారు. పంటపై శాస్త్రవేత్తలు రకరకాల పరిశోధనలు చేసి దిగుబడులను పెంచచడమే కాకుండా తెగుళ్లు, పురుగులను తట్టుకునే నూతన వంగడాలు రూపొందించే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అత్యధికంగా నిధులు విడుదల చేసే అవకాశం ఉంటుందని, తద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. కాగా జిల్లాలో సుమారు 45 వేల ఎకరాల విస్తీర్ణంలో పసుపు సాగు చేస్తున్నారని, ప్రధానంగా మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో అత్యధికంగా సాగవుతోందన్నారు.

కాగా 2014లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని పేర్కొంటూ మాట తప్పారని గుర్తు చేశారు. అయితే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమైన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించకపోతే ఉరి వేసుకుంటానని పేర్కొని మాట తప్పారని గుర్తు చేశారు. ప్రజలకు హామీలు ఇవ్వడం, ఆ హామీలు తప్పడం బిఆర్ఎస్ నేతలకు అలవాటేనని ఎద్దేవా చేశారు. కాగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చొరవతోనే పసుపు బోర్డు ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. మొన్నటి వరకు పసుపు బోర్డు గురించి మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఏ అంశంపై బీజేపీ నేతలపై మాట్లాడుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతతోనేతఆరోగ్యం

- స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోణక దేవసేనమ్మ



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** స్వచ్ఛతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని స్వచ్ఛ భారత్,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ గంటసేపు పరిసరాలు పరిశుభ్రం చేయాలని స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పిలుపునిచ్చారు.స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో భాగంగా గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో రైల్వే అధికారులు చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 15వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛత సేవ శ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్న క్రమంలో విజయవాడ రైల్వే డివిజన్ గూడూరు రైల్వే స్టేషన్ నందు స్వచ్ఛత సేవా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోణక దేవసేనమ్మ చీపురు పట్టి పరిశ్రమలను పరిశుభ్రం చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ సేవా కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. విజయవాడ డివిజన్ డిఆర్ యుసిసి మెంబర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇల్లు ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉన్నట్లయితే గాంధీజీ కలలు కన్నా స్వచ్ఛభారత్ సహకారం అవుతుందని ఆయన తెలిపారు.స్టేషన్ మేనేజర్ పి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ ఈ స్వచ్ఛత కార్యక్రమం మన దిన చర్యలో ఒక భాగం అవ్వాలన్నారు. చీఫ్ కమర్షియల్ సూపర్ వైజర్ ఆర్టీ వెంకటేస్వర్లు మాట్లాడుతూ ప్రతిఒక్కరు స్వచ్ఛత సేవ అనేది జీవితంలో ఒకభాగం భావించి మీరు ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకువడం మీబాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఓ ఎస్ఎస్ కుమార్, ఎస్ఎస్ఈ షేక్ రెహమాన్,టి సురేష్, ఆర్పీఎఫ్ సిఐ లక్ష్మి నారాయణ, 200ల మంది గూడూరు మునిసిపల్ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ ఎన్నిక



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పినపాక మండలానికి చెందిన కీసర సుధాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం భద్రాచలంలోని రాఘవ నిలయంలో జరిగిన జిల్లా ఎన్నికలలో పినపాక మండలానికి చెందిన కీసర సుధాకర్ రెడ్డి, పాల్వంచ మండలానికి చెందిన శ్రీనాధరాజు వెంకటపతిరాజు పోటిపడ్డ ఈ ఎన్నికలలో జిల్లాలోని 17 మండలాలకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారిలు మొత్తం 51మందికి ఓటింగ్ లో పాల్గొన్నారు. మొత్తం 50ఓట్లు పోలవగా 33 ఓట్లు సుధాకర్ రెడ్డికి రాగా ప్రత్యర్థి వెంకటపతిరాజుకి 17 ఓట్లు రావడంతో ఓడిపోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు గా 16 ఓట్ల మెజారిటీతో కీసర సుధాకర్ రెడ్డి గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షులు గా కీసర సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మారుతి ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా వనచర్ల రామకృష్ణ, కోశాధికారిగా బల్లెం అనిల్, కన్వీనర్ గా పంపిన రమేష్, ఉపాధ్యక్షులుగా పుట్టా శ్రీరాం మూర్తిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హుస్సేన్, గౌరవ అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు, వేముల నర్సింహారావు, షేక్ షరీఫ్, గుణగంటి సారయ్య, ఆర్కే బాబాయ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్, ఉపాధ్యక్షులు సర్వేస్, శ్యాం, సత్యం, మహబూబాబాద్ అధ్యక్షులు నీలం రమేష్, మాజీ అధ్యక్షులు మారుతీ ప్రకాష్ తో పాటుగా 17 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముంబై ఉగ్ర దాడుల సూత్రధారి అనుచరుడు ఫరూఖ్ కాల్పుల్లో మృతి

ఇస్లామాబాద్: 26/11 ముంబై ఉగ్ర దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్ అనుచరుడు కాల్పుల్లో మరణించాడు. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ) మోస్ట్ వాంటెడ్ లీడర్లలో ఒకడైన 30 ఏళ్ల ముఫ్తీ ఖైజర్ ఫరూఖ్ ను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. పాకిస్థాన్‌లోని కరాచీలో ఈ సంఘటన జరిగింది. శనివారం సమనాబాద్ ప్రాంతంలోని ఒక మతపరమైన సంస్థ సమీపంలో అతడ్ని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపినట్లు పాకిస్థాన్ మీడియా, ఆ దేశ పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. తుపాకీ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఫరూఖ్‌ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు వెల్లడించాయి. ఈ కాల్పుల్లో పదేళ్ల బాలుడు కూడా గాయపడ్డాడు. కాగా, హఫీజ్ సయీద్ కుమారుడు అదృశ్యమైన కొన్ని రోజుల తర్వాత ఖైజర్ ఫరూఖ్ కాల్పుల్లో మరణించడం కలకలం రేపింది. ఫరూఖ్‌పై కాల్పుల సంఘటన ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైంది. ఈ నేపథ్యంలో ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# చంద్రమండలంపై కాలుమోపినా ఇంకా చేతబడిని నమ్ముతున్నారు

: యూపీ బీజేపీ ఎమ్మెల్యే

లక్నో : యూపీ బీజేపీ ఎమ్మెల్యే లోకేంద్ర ప్రతాప్ సింగ్ విచిత్రమైన వ్యాఖ్యలు చేశారు. మనం అంతరిక్షంలో కాలుమోపినా కొందరు ఇంకా చేతబడి, తాంత్రిక పూజలు చేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. తనను లక్ష్యంగా చేసుకుని కొందరు చేతబడి చేస్తున్నారని ఆరోపిస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఓ ఫొటోను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. తాను శివభక్తుడినని ఇలాంటి వాటితో తనకు ఏమీ కాదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే షేర్ చేసిన పోస్ట్‌లో ఆయన ఫొటోతో పాటు కొన్ని విత్తనాలు, నూనె, పండ్లు, కూరగాయలు కనిపించాయి. ఇలాంటి చేష్టలతో శివభక్తుడినైన తనకు ఏమీ కాదని ఆయన పేర్కొన్నారు.సైన్స్ చంద్రమండలానికి చేరిన ఈ రోజుల్లోనూ ఇంకా కొందరు ఇలాంటి ట్రిక్స్‌ను నమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని మారుమూల గ్రామాలు, గిరిజన తాండాల్లో ఇప్పటికీ పలువురు చేతబడిని నమ్ముతుంటారు. ఆచార వ్యవహారాల పేరుతో వికృత క్రీడకు సంబంధించిన వార్తలు కూడా వెల్లడవుతుంటాయి.

# జనగామ, వరంగల్ జిల్లాల్లో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు..

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి

జనగామ: వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలం, జనగామ జిల్లాల్లోని దేవరుప్పుల, రాయపర్తి మండలాల నుంచి వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దేవరుప్పుల మండలం పెద్దతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుగులోత్ సుధాకర్ నాయక్, యువజన నాయకులు గుగులోత్ సురేందర్, ప్రవీణ్, అనిల్, నవీన్, గుగులోత్ సుజిత్, సుమన్ తదితరులు కాంగ్రెస్ పార్టీని వీడి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఅర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాన్ సింగ్, సర్పంచ్ కోక్య నాయక్, ఎంపీటీసీ గుగులోత్ ఆశా జ్యోతి భగవాన్, హేము నాయక్, యువజన నాయకులు గుగులోత్ పవన్, రాంసింగ్, విజయ్, మంగు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సన్నూరు గ్రామ కాంగ్రెస్ నుంచి ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతుల కొమరుమల్లు, గ్రామ సర్పంచ్ నలమాస సారయ్య, ఉప సర్పంచ్ పయ్యాల కొమురుమల్లు సహా వారి అధ్వర్యంలో చిన్నపాక రవి, చరేష్, శ్రీకాంత్ సురేష్, లాదెళ్ల గణేష్ చెరిపెల్లి వెంకన్న, బంగాళా శ్రీకాంత్, చెరిపెల్లి మధు, చిన్నపాక ప్రవీణ్, చెరిపెల్లి ప్రభు, శ్రీధర్, శ్రీకాంత్, చిన్నపాక మణికంఠ, చెరిపెల్లి దర్గయ్య, చిన్నపాక విజయ్, చెరిపెల్లి ఎల్లయ్య, దయాకర్, యాకయ్య, చిన్నపాక సంజీవ, సాయిలు, అనిల్, దుర్గయ్య, లాదెళ్ల నరసయ్య, ఆరెళ్ల ఎల్లయ్య, కాగిత లక్ష్మీనరసు, చినపాక రాజు, చినపాక కుమారస్వామి, యాగ స్వామి, రమేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొల్లన్ పల్లి గ్రామ కాంగ్రెస్ నుంచి వంగాల నరసయ్య, శ్రీనివాస్, చిట్యాల వెంకటేశ్వర్లు, ఎం రంగాచార్యులు, తోట యోగానందం, ఫణికర నాగరాజు, మిట్టపల్లి శ్రీను, భాస్కర్, కనికర కొమురయ్య, నాగండ్ల మహేందర్, చిట్యాల సురేష్, సత్తూరి వెంకన్న, మిట్టపల్లి రాజు, గజ్జి అనిల్, కాడబోయిన రాజు, బెల్లి సాంబరాజు, గోనెల ప్రశాంత్, కాడబోయిన వేణు, ఫణికర రాకేష్, నాగండ్ల హరీష్, మిట్టపల్లి నాగరాజు, బల్ల శ్రీనివాస్, మాచర్ల సోమ నారాయణ, బీసుబోయిన శేఖర్ తదితరులు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉడతల్ల కృష్ణతోపాటు వెంకన్న, అనుగాల్ తదితరులు కాంగ్రెస్ పార్టీని వీడి, బీఅర్ఎస్ పార్టీలోకి వచ్చారు. వారికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# అవినీతి దొంగ చంద్రబాబు నాయుడు

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి
- నిరుద్యోగుల కంచాల్లో అన్నం మెక్కిన దొంగ చంద్రబాబు!
- అవినీతి సక్రమం.. అరెస్టు అక్రమం..! అన్నదే టీడీపీ సిద్ధాంతం
- నారా భువనేశ్వరి, బ్రాహ్మణిల 'మోతల' సారాంశమిదే..
- దమ్ముంటే ఢిల్లీ వెళ్లి ఈడీ, ఐటీ, సీబీఐ, రాష్ట్రపతి, ప్రధాని, అమిత్ షా ఇళ్ల ముందు కాంచాలు కొట్టండి!
- స్కిల్‌స్కామ్‌లో రూ.371 కోట్ల అడ్డగోలు దోపిడీ.
- రూ.80 కోట్ల ఖర్చుతో ఏర్పాటైన సెంటర్ లో పరికరాల విలువ రూ.2 కోట్లేనంట.
- ఆదిశంకర' కాలేజీ సెంటర్‌లో వెల్లడైన నిజమిది.
- రాష్ట్రంలో 42 స్కిల్‌సెంటర్లలో ఎక్కడా పరికరాలకు ఇన్‌వాయిస్‌ల్లేవు.
- ఒకవేళ ఉంటే.నాతో చర్చకొస్తారా .?
- ఛాలెంజ్ విసిరిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) చంద్రబాబు దొంగ అని సొంతోళ్లే తేల్చారని టీడీపీ ఈ రాష్ట్రంలో అనవసరమైన రాద్ధాంతాలకు పాల్పడుతున్న నేపథ్యంలో వాస్తవాల్ని ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత మాపై ఉందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్దన్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు గురించి అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ పెద్దగా వివరణ ఇవ్వాల్సిన అవసరం లేకుండానే టీడీపీ నేతలే అసలు నిజాల్ని అంగీకరించారు. ఆమేరకు మేము తప్పులు చేసిన మాట వాస్తవమేనని ఆ పార్టీ ప్రజలకు చెప్పుకుంటుంది. స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌లో తప్పు జరిగింది కానీ.. అందులో మా చంద్రబాబు పాత్ర కొంతే.. ఇంతే.. అని టీడీపీ నేతలు చెబుతున్నారు. నిజాల్ని ఒప్పుకోవడమనేది ఒకరకంగా మంచి సాంప్రదాయమే. తమ అధినేత చంద్రబాబుపై అవినీతి మచ్చ పడిందని.. ఎలాగైనా ఆ మచ్చను చెరిపేయాలనే ప్రయత్నంలో భాగంగా టీడీపీ నేతలు, వారి పార్టీని భుజానెత్తుకుని మోస్తున్న పచ్చమీడియా నానా తంటాలు పడుతుంది. అందులో భాగంగానే ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలతో పాటు వాటి పచ్చఛానెళ్లల్లో రోజుకో కథనాల్ని ప్రచారం చేసుకుంటున్నారు. అయితే, వాళ్ల ప్రయత్నాలు మాత్రం ఎక్కడా ఫలించడంలేదు. ఈ తంతు మొత్తాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

**-నకిలీ సీమెన్స్ పేరిట జీవోలా..?**

స్కిల్‌స్కామ్‌లో సీమెన్స్ సంస్థ పేరిట ఒప్పందం చేసుకుని ప్రభుత్వం రూ.371 కోట్లు విడుదల చేసిందని.. ఆ మొత్తంలో రూ.241 కోట్లు షెల్ కంపెనీలతో చంద్రబాబు ఖాతాలో చేరిందనేది వాస్తవాధారం. అయితే, ఆయన వర్గం మాత్రం రాష్ట్రంలో కొనసాగుతున్న స్కిల్ సెంటర్లు, వాటిల్లో పరికరాలన్నీ సీమెన్స్ కంపెనీనే కొనుగోలు చేసిందని చెప్పడానికి ప్రయత్నించారు. టీడీపీ నేతలు విక్రమసింహపురి యూనివర్శిటీకి వెళ్లి అక్కడ స్కిల్‌సెంటర్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ఏవేవో కబుర్లు చెప్పారు. తీరా.అక్కడున్న ల్యాబ్ పరికరాలకు సీమెన్స్ సంస్థకు సంబంధమే లేదని ఆధారాల్ని చూపించాం. ఆ తర్వాత ఆదిశంకర సంస్థలకు వెళ్లి అక్కడ రూ.10 కోట్లతో సీమెన్స్ ఏర్పాటు చేసిన స్కిల్‌సెంటరన్నారు. సరేనని.అక్కడకెళ్లి చూస్తే అసలు విషయం తేలింది. 2017 జూన్ 30న ప్రభుత్వ జీవో నెంబర్.4 ప్రకారం 'సీమెన్స్ ఇండస్ట్రీస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ' పేరుతో 90- 10 శాతం వాటాగా పేర్కొన్నారు. సీమెన్స్ నకిలీ కంపెనీ పేరుతో స్కామ్ చేశారు.ఒక్కోసెంటర్‌కు రూ.80 కోట్లు ఖర్చు పెట్టాలి. మరి, టీడీపీ నేతలే ఆదిశంకరలో కేవలం రూ.10 కోట్లే ఖర్చుపెట్టి స్కిల్‌సెంటర్ పెట్టారని చెబుతున్నారు గదా. మరి, మిగతా రూ.70 కోట్లు ఎక్కడకు పోయాయి. ఎవరి ఖాతాలోకి చేరాయి.దీనికి సమాధానం చెప్పాలని ఆ పార్టీ నేతలకు నేను ఛాలెంజ్ విసురుతున్నాను.

**-రూ.10 కోట్ల అబద్ధాల ప్రచారమది.**

ఆదిశంకరలో కనీసం రూ.10 కోట్ల విలువైన పరికరాలతో స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టారేమోనని అక్కడికి వెళ్లి ఆరాతీస్తే.ఎక్కడా కొన్నవాటికి ఇన్‌వాయిస్ బిల్లుల్లేవు. అదేంటని, ఆదిశంకర యాజమాన్యాన్ని అడిగితే.మాకు రూ.10 కోట్ల విలువైన సామానుల్లేమీ రాలేదంటూ.కేవలం రూ.2 కోట్లతోనే ఈ సెంటర్ ఏర్పాటు చేశామని వివరించారు. దీన్నిబట్టి, మనం ఏం అర్ధం చేసుకోవాలి..? ప్రభుత్వం పేరిట టీడీపీ నేతలు మరీ, ఇంత పచ్చిమోసం చేస్తారా.నేను నిప్పు నిప్పు అని చెప్పుకునే చంద్రబాబు ఇంత దగా చేస్తాడా. అని నివ్వెర పోవాల్సిన పరిస్థితి.

**-సోమిరెడ్డీ.ఇన్‌వాయిస్‌లు చూపే దమ్ము నీలో ఉందా..?**

అధికారంలో ఉన్నోళ్లని ఎవరు ప్రశ్నిస్తారేనని ప్రజల కళ్లుగప్పి నాడు చంద్రబాబు..ఇంత అడ్డగోలుగా వ్యవహరిస్తారా. అని అందరూ ఈరోజు ఆశ్చర్యపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరున్న సీమెన్స్ కు టీడీపీ నేతలు చెబుతున్న సీమెన్స్ ఇండస్ట్రీస్ సాఫ్ట్‌వేర్‌కు ఏమీ పోలికలేదు. పొంతనలేదు. అది వేరు. ఇది వేరని మేం ఇప్పటికే అనేకసార్లు చెప్పాం. అయినా.ఆ పార్టీ నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలాంటి వారు సిగ్గులేకుండా రూ.2 కోట్లు పెట్టినచోట రూ.10 కోట్లు పెట్టినట్లు అవాస్తవాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో 42 సెంటర్లుంటే, వాటిల్లో కొనుగోలు చేసిన సామాగ్రికి సంబంధించి ఏ ఒక్క ఇన్‌వాయిస్ బిల్లు చూపలేని పరిస్థితి వారిది. వారు చెప్పినట్లు ఆదిశంకరలో రూ.10 కోట్లకు ఇన్‌వాయిస్‌లు చూపే దమ్మూధైర్యం సోమిరెడ్డికి ఉన్నట్లయితే నాతో చర్చకు రావాలని ఛాలెంజ్ విసురుతున్నాను. విక్రమసింహపురి యూనివర్శిటీ ఉదంతంతో తోకముడిచినట్లు మీరు వెళ్లకుండా.కనీసం, ఆదిశంకర కాలేజీలో మీరు చూపెట్టిన వాటిపై చర్చకొచ్చి నిజాల్ని నిగ్గుతేలిస్తే నేను రాజకీయాల్లో నుంచి శాశ్వతంగా తొలగిపోతానని ఛాలెంజ్ విసురుతున్నాను.

**-సోమిరెడ్డి నా ఛాలెంజ్‌ను స్వీకరించి ముందుకొస్తాడా.**

**-చంద్రబాబు అవినీతి మోత.**

2014 నుంచి 2019 వరకు చంద్రబాబు మోగించిన అవినీతి మోత కారణంగానే ఈరోజు ఆయన జైల్లో ఊసలు లెక్కబెట్టుకోవాల్సి వచ్చింది. పాపం.ఆయన పరిస్థితి ఇప్పుడెలా ఉందంటే, ఇంట్లో ఈగలమోత. జైల్లో దోమలమోతగా ఉంది. తప్పుచేసినోళ్లకే ప్రజలంతా సంఘీభావం తెలపాలంటూ ఆయన భార్య, కోడలు కలిసి పళ్లాలు, కంచాలు మోగించాలంటూ ప్రజల్ని సిగ్గులేకుండా కోరడం విడ్డూరంగా ఉంది.

**-లంచాలకు కంచాలమోత తగదు.**

చంద్రబాబు భార్య, కోడలు ఈ సమాజానికి అందించే సందేశం ఏంటి.

-అవినీతి సక్రమం.అరెస్టు మాత్రం అక్రమం. అనేది వారి సిద్ధాంతమా. రాష్ట్రంలోని ఎందరో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటూ మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు. నిరుద్యోగుల కంచాల్లో మెతుకులు తినేసి వారిని ఆకలితో పస్తులు పెట్టిన నేత చంద్రబాబు. అలాంటి లంచగొండులకు సంఘీభావంగా ప్రజల్ని కంచాలు మోగించమనడం, ఈలలు, డోళ్లు అంటూ వికృతచేష్టలకు పురిగొల్పడం తగదని మేధావులంతా నారా భువనేశ్వరి, బ్రాహ్మణిలకు హితవు పలుకుతున్నారు.

**-లోకేశ్ ఉత్తరప్రగల్భాలు.**

దోచుకున్న డబ్బుతో దొంగలా ఆధారాలతో సహా పట్టుబడి రాజమండ్రి సెంట్రల్ జైలుకెళ్లిన తండ్రిని కాపాడాలనే తాపత్రయంలో కొడుకు లోకేశ్ ఢిల్లీ వెళ్లాడు. ఆయన నిన్నటిదాకా ఏమని ఉత్తర ప్రగల్భాలు పలికాడో అందరూ చూశారుకదా..? తోలుతీస్తాం. తాటతీస్తాం. ఎర్రబుక్కు.నిప్పు. అన్నాడు. తీరా ఆయనొక పప్పు.తుప్పుగా తేలింది. ఢిల్లీ నుంచి ఏపీలో అడుగుపెట్టడానికి గజగజా వణికిపోతున్నాడు. ఎందుకంటే, అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్ అలైన్‌మెంట్ స్కామ్‌లో లోకేశ్ నిందితుడు కదా..? అందుకే, పారిపోయి దాక్కున్నాడు. సీఐడీ అక్కడికెళ్లి నోటీసులిస్తే చచ్చినట్లు రేపు ఏపీకి వస్తున్నాడు.

**-ఐటీ, ఈడీ ముందు మీమోత వినిపించే ధైర్యముందా.**

స్కిల్‌డెవలప్‌మెంట్, ఫైబర్‌గ్రిడ్, అమరావతి అసైన్డ్‌భూములు, ఇన్నర్‌రింగ్ రోడ్ అలైన్‌మెంట్ స్కామ్‌ల్లో చంద్రబాబు ఆధారాలతో సహా దొరికిపోయిన దొంగ. ఆయన చేసిన అవినీతిలో ఇప్పటికి బయటకొచ్చింది గోరంతే.ఇంకా వెల్లడికావాల్సిన అవినీతి కొండంత ఉంది. అలాంటప్పుడు ఇక్కడ కంచాలు, స్పూన్లు, డోళు మోగించి విజిల్స్ వేస్తే ఒనగూరే లాభమేమీ ఉండదు. నిజంగా, టీడీపీ నేతలకు దమ్మూధైర్యం ఉంటే.ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతిభవన్ ఎదట, ప్రధాని మోదీ దగ్గర, కేంద్రహోం మంత్రి అమిత్‌షా ముందు నిలబడి మోగించడమో.. లేదంటే, ఐటీ నోటీసులిచ్చిన రూ.118 కోట్లకు లెక్కలున్నాయంటూ అక్కడ, ఈడీ ఆఫీసుల ముందు మోతమోగిస్తే బాగుంటుందేమో ఆలోచన చేయాలి.

**-టీడీపీ నేతలు సిగ్గుతో తలదించుకోవాలి.**

నిన్న వినాయక నిమజ్జనం సందర్భంగా రాష్ట్రంలో ఊరూరా డప్పులు మోగిస్తూ ఈలలేసుకుంటూ సందడి సందడిగా కార్యక్రమాలు జరిగాయి. మరోవైపు టీడీపీ నేతలు మాత్రం ఆ సందళ్లే మా నాయకుడు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా జరిగిన మోతగా పచ్చమీడియాలో లైవ్‌లిచ్చుకుని మరీ సంతృప్తి పడ్డారు. పోనీ, విఘ్నవినాయకుడ్ని నీళ్లల్లో కలిపి నిమజ్జనం రావడంలేదంటే ఆపార్టీ పరిస్థితి ఎంత దారుణంగా దిగజారిపోయిందనేది అర్థమౌతుంది. కనుక, ఇప్పటికైనా టీడీపీ నేతలు, తమ అధినేత చంద్రబాబు అవినీతికి సిగ్గుతో తలదించుకుని రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పుకోవడం మంచిదని మంత్రి సూచించారు.

## లోక్‌సభ ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల్లో మార్పులు

### - శరద్ పవార్



పుణే : విపక్ష ఇండియా కూటమి తదుపరి కార్యాచరణ త్వరలో ఖరారవుతుందని ఎన్సీపీ వ్యవస్థాపకులు శరద్ పవార్ పేర్కొన్నారు. దేశ ప్రజలు మార్పు కోరుతున్నారని, 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం ఈ మార్పు కనిపిస్తుందని ఆయన అన్నారు. తమ పార్టీ చీలిక వ్యవహారానికి సంబంధించి ఈనెల 6న ఢిల్లీలో జరిగే ఈసీ విచారణకు హాజరవుతానని తెలిపారు.ఎన్సీపీ వ్యవస్థాపకులు ఎవరన్నది అందరికీ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. శరద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ తిరుగుబాటుతో ఎన్సీపీ జులై 2న నిట్టనిలువునా చీలిన సంగతి తెలిసిందే. అజిత్ పవార్ నేతృత్వంలో పలువురు ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండే శిబిరంలో చేరారు. వీరిలో ఎనిమిది మందికి మంత్రి పదవులు లభించాయి. పార్టీ పేరు, గుర్తు తమకే చెందాలంటూ ఇరువర్గాలూ ఈసీని ఆశ్రయించాయి. ఎన్సీపీ ఎవరిదనేది అందరికీ తెలుసని, కొందరి అభిప్రాయం వేరుగా ఉన్నా ప్రజాస్వామ్యంలో వారికి ఆ హక్కు ఉంటుందని, దీనిపై తాను వ్యాఖ్యానించనని పవార్ పేర్కొన్నారు. బీజేపీతో చేతులు కలిపిన వారికి ఎన్సీపీలో చోటు లేదని స్పష్టం చేశారు. ఈ తరహాలో రాజీపడటాన్ని తాము ఆమోదించబోమని ఆయన స్పష్టం చేశారు.

## ఎన్డీఏ, ఇండియా బ్లాక్‌కు పూర్తిగా దూరం

### : మాయావతి



లక్నో: తమ పార్టీ ఏ కూటమిలో చేరబోదని బీఎస్పీ అధినేత్రి మాయావతి స్పష్టం చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ, ప్రతిపక్షాల కూటమి ఇండియా బ్లాక్‌కు పూర్తిగా దూరమని మరోసారి పునరుద్ఘాటించారు. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అయిన మాయావతి ఈ మేరకు ఆదివారం ప్రకటించినట్లు ఆ పార్టీ పేర్కొంది. రాబోయే లోక్‌సభ ఎన్నికలకు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో పార్టీ సంసిద్ధత గురించి సీనియర్ నేతలతో ఆమె చర్చించినట్లు తెలిపింది. 'అధికార ఎన్డీఏ, ప్రతిపక్షాల 'ఇండియా' కూటమికి పూర్తి దూరం కొనసాగిస్తూనే పార్టీని బలోపేతం చేయడం కోసం పనిచేయాలని పార్టీ నేతలకు మాయావతి మరోసారి స్పష్టం చేశారు' అని బీఎస్పీ పేర్కొంది. కాగా, బీజేపీ కొత్త ఎన్నికల వ్యూహం గురించి కూడా పార్టీ సమావేశంలో మాయావతి ప్రస్తావించారు. ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం, ఆదాయం తగ్గుదల, రోడ్ల అధ్వాన్న స్థితి, శాంతిభద్రతలు, ఆరోగ్యం, విద్యారంగంలో సమస్యలను ప్రజలు ఇప్పటికీ ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రజాప్రయోజనాలు, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాల విషయానికి వస్తే బీజేపీ, కాంగ్రెస్‌ల వైఖరి దాదాపు ఒకే విధంగా ఉందని ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ప్రజా వ్యతిరేకమని మాయావతి దుయ్యబట్టారు. అలాగే తప్పుడు వార్తలు, రాజకీయ కుట్ర పూరిత ప్రచారాల పట్ల అలెర్ట్‌గా ఉండాలని పార్టీ క్యాడర్‌కు ఆమె సూచించారు.

## వరల్డ్ రైల్వే టెన్నిస్‌లో హైదరాబాదీ పొన్నాల సిద్ధార్థ్‌కు గోల్డ్ మెడల్..

### అభినందించిన మంత్రి తలసాని



హైదరాబాద్: వరల్డ్ రైల్వే ఆధ్వర్యంలో బల్గేరియాలో జరిగిన ప్రపంచస్థాయి టెన్నిస్ పోటీలలో తెలంగాణకు చెందిన యువకుడు పొన్నాల సిద్ధార్థ్ సత్తా చాటడం ఎంతో గర్వంగా ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా మార్కెట్ డివిజన్ బండిమెట్‌కు చెందిన పొన్నాల సిద్ధార్థ్ గత నెల 18 నుంచి 24వ తేదీ వరకు బల్గేరియాలో వరల్డ్ రైల్వే ఆధ్వర్యంలో జరిగిన టెన్నిస్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్ ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని మంత్రి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సిద్ధార్థ్ వెంట మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## బోను డోర్ లాక్ చేయడం మరిచిన జూ సిబ్బంది.. దాడి చేసి చంపిన సింహం



టోక్యో: సింహం ఉన్న బోను డోర్ లాక్ చేయడం జూ సిబ్బంది మరిచిపోయాడు. ఈ నేపథ్యంలో అది అతడిపై దాడి చేసి చంపేసింది. (%గశీశీవవజూవతీ ఎఱశ్రీశ్రీవస ఎఎ శ్రీఱశీఅ%) జపాన్‌లోని ఫుకుషిమాలో ఈ సంఘటన జరిగింది. గురువారం తోహోకు సఫారీ పార్క్‌కు చెందిన 53 ఏళ్ల జూకీపర్ కెనిచి కటో ఒక సింహానికి ఆహారం పెట్టాడు. అయితే సెఫ్టీ డోర్‌ను లాక్ చేయడం మరిచిపోయాడు. ఈ నేపథ్యంలో ఆ సింహం అతడిపై దాడి చేసింది.

మెడ కొరికి చంపేసింది. కాగా, రక్తం మడుగుల్లో పడి ఉన్న కెనిచి కటోను మిగతా జూ సిబ్బంది గమనించారు. అతడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. అయితే సింహం దాడిలో సీనియర్ జూకీపర్ మరణించడం పట్ల ఆ జూ యాజమాన్యం అతడి కుటుంబానికి సంతాపం తెలియజేసింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొంది. అలాగే భద్రతా పరమైన చర్యలను మెరుగుపరిచేందుకు ఆ జూను తాత్కాలికంగా మూసివేసినట్లు ప్రకటించింది.

## రాగిడి లక్ష్మారెడ్డి సహకారంతో కంటి అద్దాల పంపిణీ చేసిన మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



కాప్రా (ప్రశ్న న్యూస్) మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ లో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం గోపి మెమోరియల్ హై స్కూల్, వాసవిశివానగర్ కాలనీ కుషాయిగూడ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పలకల నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల పోచయ్య గౌడ్,చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాసుల సతీష్ గౌడ్,ఖదీర్,నీరజ రెడ్డి, శ్రీనివాస్, హీరాలల్ నాయక్ గార్ల చేతులమీదుగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ మెగా మెడికల్ క్యాంపులో కంటి అద్దాలు తీసుకున్న వాసవిశివానగర్ కాలనీవాసులు తమకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినందుకు గాను సంతోషం వ్యక్తం చేస్తూ మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు. ఈకార్యక్రమంలోమధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తా

### - బండారి లక్ష్మారెడ్డి



కాప్రా(ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం మీర్పేట్ హెచ్ బి కాలనీలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అబ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.సందర్భంగా అయన మాట్లాడుతూ నాయకుల కార్యకర్తల సలహాలు సూచనలు తీసుకుంటూ .రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడతానని తెలియజేశారు. ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించి జనాభా ప్రాతిపదికన అవసరమైన వంద పడకల ఆసుపత్రిని ,జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లో ఉన్నానని అదేవిధంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారిని పార్టీ శ్రేణులు అధ్యధిక మెజారిటీతో గెలిపించాడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. అనంతరం మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారి గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే పదవిలోకి రాకముందే డైమండ్ హిల్స్ కాలనీ, న్యూ నరసింహ నగర్, తిరుమల నగర్ ఎక్స్టెన్షన్ కాలనీలను రైల్వే జోన్,ఓపెన్ జోన్ల నుండి రెసిడెన్షియల్ జోన్ గా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోకు కృషి చేసిన బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులు మరియు ఆయా కాలనీల ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో బండారు లక్ష్మారెడ్డి గారిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న



# గౌడవెల్లి గ్రామ పెద్ద చెరువులో చేప పిల్లలు పంపిణీ

## మాజీ సర్పంచ్ అప్పమ్మ గారి జగన్ రెడ్డి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)ప్రజా సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని గ్రామ మాజీ సర్పంచ్ అప్పమ్మ గారి జగన్ రెడ్డి అన్నారు. గౌడవల్లి గ్రామ పెద్ద చెరువులో ఆదివారం మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం వంద శాతము రాయితీపై అందజేసిన చేప పిల్లను వదిలి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. చెరువులను మిషన్ కాకతీయ పథకంలో అభివృద్ధి చేయడంతో రైతులు, మత్స్యకారులకు ఉపయోగపడుతుందన్నారు. అలాగే గొల్ల కురుమలకు రాయితీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్నారని, రజకులకు దోబీ ఘాట్లు, ఉచిత కరెంటును సీఎం కేసీఆర్ అందజేస్తున్నారు అని తెలిపారు. సీఎం కేసీఆర్ చెప్పిన బాటలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి పయనిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. సొంత నిధులతో గ్రామ గ్రామాన సిసి రోడ్లు వేయిస్తున్నారని, ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి నిధులను అందజేస్తూ ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి సంక్షేమానికి చేస్తున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. మంత్రి మల్లారెడ్డిని మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త కంకణ బద్ధులై ఉన్నారన్నారు. బీ ఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య కారుల సంఘం అధ్యక్షులు ఆకుల కృష్ణ, పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, సత్యనారాయణ, కృష్ణా, నాగరాజు, కుమర్, నాయకులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి వేడుకలను పురస్కరించుకొని..

## ఆదివారం మేడ్చల్ ముస్లిములు శాంతి ర్యాలీని నిర్వహించారు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రోజు మేడ్చల్ ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు మేడ్చల్ పెద్ద మసీదు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించి వీకర్ సెక్షన్ కాలనీలో ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని ఈ మిలాద్ ఉన్ నబీ వేడుకలను జరుపుకుంటామని తెలిపారు. ఆయన ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను, బోధించారని పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మేడ్చల్ సిఐ బి.యన్.రెడ్డి భద్రత ఏర్పాటు చేపట్టారు.కార్యక్రమంలో మేడ్చల్ ముస్లిం పెద్దలు సయ్యద్ ఇనాయత్ అలీ, మహబూబ్ అలీ, సయ్యద్ లాయక్ అలీ. ఎండి రఫీక్, ఎండి సమద్ ఖాన్, మునీర్ మొలిసాబ్, ఎండి ఆబెద్, స్థానిక ముస్లిం యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శిల్పారామంలో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ సందర్భంగా హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అద్దాల సంచులు, బట్టలు, చీరలు, కాచ్వర్క్ చేసిన చీరలు, డ్రెస్ మెటీరియల్స్, చెక్కతో తయారు చేసిన గృహాలంకారాలు, మడ్ మిర్రర్ వర్క్, పటోళ్ల చీరలు, తంగళియ చీరలు, చున్నీలు, బ్లాక్ ప్రింటింగ్ మెటీరియల్స్ సందర్శకులకు పది రోజుల పాటు అందుబాటులో ఉంటాయని అన్నారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన జానపద నృత్యాలు కాచి గోడి, పప్పెట్ షో, మరియు రాస్ గర్భ నృత్యాలు ఎంతగానో అలరిస్తున్నవి. ఆదివారం జరిగిన కందుల కూచిపూడి నాట్యాలయం గురువర్యులు, రవి,శిష్య బృందం కూచిపూడి ప్రదర్శన సందర్శకులను ఎంతగానో అలరించింది.

# బిజెపి పార్టీలో చేరిన జెట్టి శంకర్. జెట్టి చంద్రయ్య



మంథని (ప్రశ్న న్యూస్ ) ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ లో చేరిన నెల్లిపల్లి మచ్చ పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు జెట్టి శంకర్ కార్యదర్శి జెట్టి చంద్రయ్య వారికి బిజెపి పార్టీ కండువాలు కప్పి వారిద్దరిని పార్టీలోకి ఆహ్వానించినారు బిజెపి పార్టీని మంథని నియోజకవర్గంలో సునీల్ రెడ్డి గెలుపే ముఖ్యంగా ప్రజల్లోకి వెళ్లి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని వారు సూచించినారు వారితోపాటు పోతర వేని క్రాంతి. తదితరులు ఉన్నారు

# డాక్టరేట్స్ కి ప్రకృతి ఆశ్రమంలో అభినందన సభ.



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఎన్ని కష్టాలు ఉన్నా, ఒడిదుడుకులు ఎదురైనా, అనేక డిగ్రీలు సాధించి, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం, బస్టాండ్ సమీపంలో గల ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటుచేసిన, 'డాక్టరేట్స్' అభినందన సభలో పలువురు పాల్గొని మాట్లాడారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న పగిడి కత్తుల విజయ్ కుమార్, కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వర్తిస్తున్న ఎ.వెంకట్ లను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో పలువురు పాల్గొని మాట్లాడారు. మొక్కల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సభలో సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రసన్నకుమార్, విశ్రాంత అధ్యాపకులు రాజీర్, జేబీ శౌరి, మహమ్మద్ ముస్తఫా, ఎస్ కే నబి సాహెబ్, సింగర్ వెంకటముత్యం, బిక్కులాల్, బాలు, పిచ్చయ్య, పరశురాములు, సాగర్, ఆశ్రమ కోఆర్డినేటర్ సుగుణ రావు తదితరులు పాల్గొన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్, సామాజికవేత్త డాక్టర్. బత్తుల కృష్ణయ్య 77వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సన్మాన గ్రహీతలకు, అతిథులకు, మొక్కల రాజశేఖర్ మొక్కలను అందించి స్వాగతం పలికారు. టుంపురి శివ వందన సమర్పణ గావించారు.

# తిరుపతి రెడ్డి రాజీనామా బాధకరం

- అధిష్టానం ఉదయపూర్ డిక్లరేషన్ ను పాటిస్తుందని నమ్ముతున్నాం
- ఒక కుటుంబంలో ఇద్దరికి టికెట్లు ఉండవు
- పాత కార్యకర్తలు అధైర్య పడవద్దు
- ఎవరికి వారిగా ర్యాలీలు తీయడం క్రమశిక్షణ రాహిత్యం
- తెలంగాణ పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేయడం వ్యక్తిగతంగా తనకు బాధను కలిగించిందని లితెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణలి వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తను గుర్తించి, దేశానికి మార్గదర్శిగా నిలిచిన ఉదయపూర్ డిక్లరేషన్ ను పాటిస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా ఎవరికీ టికెట్లు ఖరారు చేయలేదని, ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబంలో ఇద్దరికీ టికెట్లు ఉండవని ఆయన ప్రకటించారు. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తారని, ఆ ప్రకారం నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తాను మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థిని కాగలనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

### కొందరి అత్యుత్సాహం పార్టీకి ప్రమాదకరం

కాంగ్రెస్ పార్టీలోని పాత కార్యకర్తలు విస్మయానికి గురి చేసేలా ఎవరిని సంప్రదించకుండా సొంత ప్రయోజనాల కోసం ర్యాలీలు చేయడం పార్టీ క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లంగించడమేనని ఆయన వెల్లడించారు. పార్టీ నియమావళి ప్రకారం ర్యాలీలు నిర్వహించాలని, నియోజకవర్గంలోని పీసీసీ ప్రతినిధులను సంప్రదించకుండా దండయాత్రలా మెదక్ వచ్చేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలను ఆయన తప్పుపట్టారు. ఈ పరిణామాలతో కాంగ్రెస్లో గత పదేళ్లుగా పనిచేస్తూ అధికార పార్టీ అణిచివేతకు గురైన కార్యకర్తలు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందరినీ సంప్రదించి, ఒప్పించి మాత్రమే కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు.

# కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లా కౌడిపల్లీ మండలంలో ఉన్నటువంటి 'జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో' ఆదివారము రోజున ఉచిత కంటి పరీక్షా శిభిరం నిర్వహించారు.ఇందులో భాగంగా నేత్ర వైద్య నిపుణుడు సురేష్ సిబ్బంది సౌజన్య, సైఫ్ అలీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలనుండి ఉచిత కంటి పరీక్షా శిబిరానికి అధిక సంఖ్యలో జనాలు రావడం జరిగింది.ఈ సందర్భంగా నేత్ర వైద్య నిపుణుడు సురేష్ మాట్లాడుతూ తల నొప్పి, కంటి నొప్పి, కళ్ళు ఎర్రబడటం, చూపు మందగించటం, కంటి నుండి నీరు కారడం మరి ఇతర సమస్యలు ఏవైనా ఉంటే మేడ్చల్ లోని 'ఆక్సివిజన్ లేజర్ కంటి ఆసుపత్రిని సంప్రదించమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# జవహర్ నగర్ పార్క్ పచ్చని చెట్లతో విరాజిల్లాలి

## - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో రూ.25 లక్షల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే పార్క్ సుందరికరణ అభివృద్ధి, ప్రహరి గోడ నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వస్తువులు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటానని తెలిపారు. పార్క్ అభివృద్ధితో స్థానికులకు,వాకింగ్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.పార్క్ అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టి,ప్రహరి గోడ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, పార్క్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి సంరక్షిస్తామని పేర్కొన్నారు, పార్క్ లో విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు.నియోజకవర్గంలో మరిన్ని కాలనీ లలో పార్క్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తం కాకపోతే మళ్లా ఆగం పట్టిస్తరు.అబద్దాలతో అధికారం కోసం ఎదురుచూస్తాండ్లు.

## మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ



మంథని (ప్రశ్న న్యూస్ ) అభివృద్ధి.సేవ చేస్తుంటే అబండాలు చేస్తుండుమీకు మేలు చేసే నాయకుడెవరో ఆలోచన చేయాలిబీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రజాహిత పథకాల అమలు మంథని మండలంలోని బెస్తపల్లి,సిరిపురం, ఉప్పట్ల, విలోచవరం గ్రామాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద యాత్రలో మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ అనేక ఏండ్లు ఒకే కుటుంబానికి ఓట్లు వేస్తే వెనుకబాటుకు గురి చేసిన కాంగ్రెస్సోళ్ల విషయంలో మనం అప్రమత్తం కాకపోతే మళ్లా ఆగం పట్టిస్తరని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ సూచించారు. ఆదివారం మంథని మండలం బెస్లపల్లి, సిరిపురం, ఉప్పట్ల,విలోచవరం,మల్లెపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు మంగళహారతులు, కోలాటాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆమె మాట్లాడుతూ మనం ఆలోచన చేయకుండా మంచోళ్లని ఓట్లు వేస్తే మన కష్టాలు,కన్నీళ్లు పట్టించుకోవడం లేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు

# స్వచ్ఛతాహి సేవ ముగింపు



ధర్పల్లి(ప్రశ్నా న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో స్వచ్ఛ ఇ సేవ పక్షోత్సవాలు 15వ తేదీ నుండి అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి వరకు ఉన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధర్పల్లి ఎంపీపీ నల్లసారిక హనుమంతు రెడ్డి ఈ కార్యక్రమం ధర్పల్లి సబ్టేషన్ ప్రాంతంలో పిచ్చి మొక్కల్ని తీసేస్తూ తమ కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ మాట్లాడుతూ మన ఇంటిని ఎలాగా స్వచ్ఛతంగా శుభ్రంగా ఉంచుకుంటామో అలా ఉంచుకోవాలి మన దేశం మన ఊరు మన ఇల్లు అనే ఆలోచనతోని శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రావని ఆమె అన్నారు.సర్పంచ్ మాట్లాడుతూ మన ఇల్లు మన ఊరు మన జిల్లా రాష్ట్రం దేశం ఇలా మనం మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే దేశమంతా శుభ్రంగా ఉంటుంది రోగాలు లేని దేశంగా మారుతుంది మన ఆలోచన మన నడవడికనే మనకు దిశానిర్దేశం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంపీపీ నల్లసారిక హన్మంత్ రెడ్డి,సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్ , ధర్పల్లి మాజీ మండల అధ్యక్షుడు నల్ల హనుమంత్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ మజీద్, నజీర్, ఎండిఓ లక్ష్మణ్, జిపి సెక్రెటరీ సైపోద్దీన్, విడిసి చైర్మన్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# లేటవుతున్న తేవడం మాత్రం గ్యారెంటీ అంటున్న ఎంపీ ధర్మపురి అరవింద్

## నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు సంబరాలు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) పసుబోర్డు తెస్తానని ధర్మపురి అరవిందు ఎంపీ ఎలక్షన్ల సమయంలో బాండ్ పేపర్ రాసిచ్చారు దాని ప్రకారం మూడు రోజుల్లో తెకపోవచ్చు కానీ ఇప్పుడు నరేంద్ర మోడీ తెలంగాణలో పసుబోర్డు నిజాంబాద్ కు ఇస్తున్నట్టు ప్రకటించారు. లేటవుతున్న తేవడం మాత్రం గ్యారెంటీ అయిందంటూ బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు పసుపు బోర్డు తెస్తే రైతులందరికీ లాభం కానీ దాని ప్రాసెస్ చాలా బాగా ఉంది అందుకే లేట్ అయింది ఫసుపు బోర్డు కాకుండా స్పేస్ బోర్డు కూడా తీసుకొచ్చాడు స్పైస్ బోర్డుతో పసుబోడుతో రెండుట్లే వల్ల రైతులకు ఎంతో లాభం జరుగుతుంది అదే కాకుండా ఇప్పుడు పసు దిగుమతులను ఆపేయడం మూలంగా మన పసుపుకు ధర పదివేల పైన పలుకుతా ఉంది ఇప్పుడు ఎంతో అదృష్టంగా భావిస్తున్న రైతులు తమ సంబరాలు చేసుకుంటున్నారు చేసిన పనికి నరేంద్ర మోడీ దేశం లోని కాకుండా ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా పేరు తీసుకొచ్చి ఆయన నంబర్ వన్ గా నిలబడ్డారు నరేంద్ర మోడీకి ప్రతి ఒక్కరూ జీవితాంతం రుణపడి ఉంటారు అని ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు అన్నారు.

# 2,25,000 వేలు పలికిన మహాగణపతి నగర్ కాలనీ గణనాథన్ లడ్డు

## లడ్డుని కైవసం చేసుకున్న భక్తులు అనంతుల ఉమా రెడ్డి స్వప్న దంపతులలు

## శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్



మేడిపల్లి(ప్రశ్న న్యూస్) బోడుప్పల్ కార్పొరేషన్ మూడో డివిజన్ మహాగణపతి నగర్ కాలనీలో కొలువైన గణనాథుని లడ్డు 2,25000 వేలు పలికింది. కాలనీకి చెందిన అనంతుల ఉమా రెడ్డి, స్వప్న, దంపతులు వేలంపాటలో గణనాథుని లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకోగా ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్త చందర్ గౌడ్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలనీలో గణనాథునికి అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించిన భక్తులకు శుభాకాంక్షలు అని, వేలంపాటలో లడ్డుని, నాధుని కండువాని కైవసం చేసుకున్న భక్తులకు శుభాకాంక్షలు అని అన్నారు. ప్రతి పండుగను ఆనందోత్సవాలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని సూచించారు. గణనాథ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కాలనీ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల నరసింహ గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరాన్ని చీకట్లో ఉంచిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుందని

# బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ,

# పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు.



మంథని( ప్రశ్న న్యూస్ ) ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో బాగంగా ఏడో రోజు ఆదివారం మహదేవ్‌పూర్ మండలం నుంచి కాటారం మండలం మీదుగా మంథనికి చేరుకుంది. మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం నుంచి పోస్కులపల్లి, మద్దులపల్లి, సంధ్రువెల్లి, అన్నారం, గుండ్రత్ పల్లి మీదుగా కాటారం మండలం దామెరకుంట, విలసాగర్, గంగారం నుంచి మంథని మండలం అడవిసోమన్‌పల్లికి చేరుకుంది. ప్రజా ఆశీర్వాద పాదయాత్ర సందర్బంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఆయా గ్రామాల ప్రజలు నీరాజనాలు పలికారు.బారీ ఎత్తున తరలివచ్చి మధన్న అడుగులో అడుగు వేస్తూ ముందుకు నడిచారు.మహిళలు సైతం మంగళహరతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాడు చొక్కారావు హయాంలోనే కాళేశ్వర క్షేత్ర అభివృద్దిజరిగిందే తప్ప ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధికి బాటలుపడ్డాయన్నారు. భక్తి ఉన్నోళ్లు బాపనోళ్లు కులంలో ఉంటారని చొక్కారావు చాటిచెప్పారని, కానీ అదే సామాజిక కులంలో పుట్టిన వాళ్లు కనీసం కాళేశ్వర క్షేత్రాన్నిపట్టించుకోవాలని ఆలోచన చేయలేదన్నారు. ఇక్కడ పుట్టకపోయినా ఈ ప్రాంతంతో సంబంధంలేకపోయినా మనం ఓట్లువేయకపోయినా ఈ ప్రాంతంతో సంబందంలేనివాళ్లు అబివృద్ధి చేశారేకానీ ఇక్కడి ఓట్లతో ఏండ్లకుఏండ్లు అధికారం చేపట్టిన వాళ్లు మాత్రం ఆ దిశగా అడుగులు వేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వాల పనితీరు, బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుతో పాటు ఈ ప్రాంత నాయకుల తీరుపై యువకులు ఆలోచన చేసి చర్చించుకోవాలన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చర్చించి ఆలోచనచేయడం యువతరం బాధ్యత అని, యువతరం పిడికిలి బిగిస్తే ఏదైనాసాధించవచ్చునే విషయాన్ని గ్రహించాలన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వపాలనతో ఒకవైపుప్రభుత్వం, మరోవైపు తాను ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్నామని,ప్రభుత్వపథకాలతో పాటు ట్రస్టు ద్వారాసేవలు అందించామని ఆయన గుర్తు చేశారు. తాము అభివృద్ధి సేవలు చేస్తుంటే ఓర్వలేకనే కాంగ్రెస్సోళ్లు బదనాం చేస్తున్నారని ఆయన వివరించారు. ఎన్ని అబద్దాలు చెప్పి మోసం చేసినా మనకుమర్చిపోయే గుణం ఉన్నది కనుకనే మళ్లా నక్క వేషాలతో మన ముందుకు వస్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అనేక సంక్షేమపథకాలు అమలు అవుతున్నాయని, మిషన్ కాకతీయ, రైతుబంధు, అమ్మ ఒడి, కేసీఆర్ కిట్, పింఛన్‌లు, ప్రభుత్వ బడులలో వసతులు, ఆధునిక వైద్యంలాంటి సౌకర్యాలుకల్పిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. కాళేశ్వర ఆలయంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టసారించారని, ఇప్పటికే అనేక విధాలుగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ రూ. 25కోట్ల నిధులు మంజూరీచేసి అభివృద్ధికి శ్రీకారంచుట్టారని ఆయన గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రింగ్‌రోడ్డు పూర్తిచేశామని, కాళేశ్వరం బైపాస్ రోడ్డు, టెంపుల్ రోడ్,మద్దులపల్లి రోడ్, పుష్కర ఘాట్‌లను పూర్తి చేశామన్నారు. తాము చేసిన అభివృద్ధినిచెప్పుకుంటున్నామని, కానీ కాంగ్రెస్సోళ్లకు చెప్పుకోవడానికి ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు.ఈ క్రమంలో ప్రజలను మళ్లా మోసం చేయాలని ఆరు గ్యారెంటీ లేని పథకాలను ప్రజల ముందుకు తీసుకువస్తున్నారని, ఓవైపు రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ రాదని, బీఆర్ఎస్ పార్టీప్రభుత్వం వస్తుందని చెప్తుంటే ఇక్కడి నాయకులు మాత్రం ఆరుపథకాలను అమలు చేస్తామంటూ ఓట్లను దండుకోవడానికి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన వివరించారు. అనేక ఏండ్లు అబద్దాలతో అధికారంలోకి వచ్చి ఏమీ చేయని తోడేలు కుటుంబాన్ని నమ్మితే మళ్లా నట్టేట ముంచుతారని ఆయన అన్నారు.కాళేశ్వరంలో జరిగేపుష్కరాల సమయంలో ఆటో వాళ్లకు బోటు నడిపే వాళ్లకు ఇబ్బందులు ఉంటున్నాయని, తమ దృష్టికి తీసుకువచ్చారని, వారి మంచి మార్గం చూపించేబాధ్యత తనదేన్నారు. ఈనాడు కొన్ని తాత్కాలిక ఇబ్బందులు ఎదురైనా దీర్ఘకాలిక ప్రయోజనాల కల్పనకు ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆ పార్టీని, పాలకులను ఎదిరించిపోరాడారని, మల్లారెడ్డి, రాంనారాయణగౌడ్ లాంటి వాళ్లను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జెండాలు మోసిసేవలు చేసినా సాయం కోసంపోతే అవమానం చేశారని, అలాంటి కాంగ్రెస్సోళ్లను నమ్మకూడదని ఆయన హితవుపలికారు. మన కష్టాలు తీర్చేందుకు ఏనాడైనా ప్రస్తుత ఎమ్మెల్యే కలెక్టర్‌దగ్గరకు పోయాడా అని ఆయన ప్రశ్నించారు. ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరంను మంత్రిగా విప్‌గా ఉండి టూరిజం చేయాలని ఆలోచన చేయలేదన్నారు. కానీ రాబోయే రోజుల్లో కాళేశ్వర క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చుదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికలు వస్తున్నాయని నోట్ల సంచులతో వస్తారని, మాయమాటలు చెప్తారని మరోసారి వాళ్ల మాటలు విని మోసపోతే మన భవిష్యత్ తరాలకే ప్రమాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ ప్రాంత ప్రజలతో పాటు యువతరం సమాజానికి మంచి సందేశం ఇచ్చేలా ఆలోచన చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 డివిజన్లో

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### సుమారు 6 కోట్ల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం

### ప్రజా సేవ కోసమే ప్రత్యక్ష రాజకీయాల్లోకి

### - సిగురు రేణు రవికుమార్ ముదిరాజ్



బోడుప్పల్ (ప్రశ్న న్యూస్) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్లో సిగురు రేణు-రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 15వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,పాల్గొని సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో 15వ డివిజన్ అభివృద్ధిలో వెనుకబడిందని,రోడ్లు సరిగా లేక ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,15వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చిగురు రేణు-రవికుమార్ దంపతులు తన దృష్టికి తీసుకు వచ్చారని,వారికి ఇచ్చిన హామీ మేరకు డివిజన్లో పర్యటించి సుమారు 6 కోట్ల నిధులతో సీసీ రోడ్లు ఇస్తున్నామని అన్నారు.అనంతరం రేణు రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్ ప్రజల అవస్థలు చూడలేక సమస్యలను మంత్రికి విన్నవించామని, అడిగిన వెంటనే నిధులు కేటాయించి సిసి రోడ్లు నిర్మించేందుకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డికి మేయర్ సామల బుచ్చిరెడ్డి కి అధ్యక్షుడు మంద సంజీవరెడ్డికి 15వ డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని,ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పార్టీ కోసం ప్రజల కోసం పూర్తి సమయాన్ని వెచ్చిస్తున్నానని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు.డివిజన్ వాసులు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బోయిన్పల్లిలోఎస్.కే.క్రియేషన్స్ లో నవరాత్రి ఉత్సవాలు



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఉత్తర భారతీయులు దేవి నవరాత్రులు ఘనంగా ఆట పాటలతో నిర్వహిస్తారు.నిన్నఎస్.కే.క్రియేషన్స్ ఆధ్వర్యంలోరాబోయే దసర నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు శ్రీకాంత్ తెలిపారు .అలాగే ఈ తొమ్మిది రోజులు దసర నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 15 నుంచి 24 వరకు బోయిన్పల్లి లోని మల్లారెడ్డి గార్డెన్లో ఘనంగా దాండియా వేడుకలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఆర్గనైజర్ శ్రీకాంత్ వెల్లడించారు.దసర నవరాత్రిఉత్సవ్ పోస్టర్ ను నిర్వాహకులు ఆవిష్కరించారు.మహారాష్ట్ర నుంచి ప్రత్యేకంగాకళాకారులు సినీ తారలు కూడా ఈ దాండియా ధమాల్ లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా కుటుంబ సమేతంగా వచ్చే వారికి ఆఫర్లను కూడా ఇస్తున్నామని ఎస్.కే.క్రియేషన్స్‌నిర్వాహకులు తెలిపారు .అలిగే ఎస్.కే.నవరాత్రి ఉత్సవ్‌పేరుతో ఈ ఏడాది అంగరంగ వైభవంగా దాండియా మేళానునిర్వహిస్తున్నట్లు శ్రీకాంత్ వెల్లడించారు.అదిగాక ముంబైనుంచి 18 మంది ప్రత్యేక టీం దాండియా నిర్వహించడానికి వేస్తున్నారని ప్రతి రోజూ సుమారు 15000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఎస్.కే.క్రయేషన్స్ టీం తెలిపారు.

# బోయిన్పల్లి మార్కెట్లో స్వచ్ఛతాహి సేవాలో సెక్రటరీ





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 నుంచి , మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవ దృక్పథంతో దేశవ్యాప్తంగాకేంద్ర ప్రభుత్వం తరపున, స్వచ్ఛంధ సేవ సంస్థల తరుపున సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇఓ మధుకర్ నాయక్ పేర్కొన్నారు.అలాగే ఆయన మాట్లాడుతూమహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారిచ్చిన స్వచ్ఛభారత్ స్పూర్తితో నిన్నబోర్డు పరిధిలో ఉన్న "దోబి ఘాట్" మైదానంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం చేపట్టారు.ప్లే గ్రౌండ్లో చెత్తాచెదారం వేయొద్దు అనిక్రీడాకారులకు సిఇఓ మధుకర్ నాయక్ తెలిపారు.అలాగే ఆటస్థలంలో పేరుకు పోయిన చెత్తని బోర్డు సిబ్బంది, నేతలు,స్థానికల సహాయంతో రెండు వాహనాల్లో తరలించారు.దేశవ్యాప్తంగా స్వచ్ఛంగా కోట్లాదిమంది ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు శ్రమదానంలో పాల్గొంటున్నారు."స్వచ్ఛతాహి సేవా స్వచ్ఛ" అక్టోబర్ ఒకటిన దేశప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలనిపిలుపు నిచ్చారు.సికింద్రాబాద్‌కంటోన్మెంట్ ఎమ్మెల్యే నియోజకవర్గం పరిధిలో పలు కాలనీ, బస్తీల్లో నేతలు చీపుర్లతో రోడ్లు,పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేశారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ అధికారులు పాలకమండలి, అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం లో పాల్గొన్నారు.దేశ ప్రధాని పిలుపుమేరకు స్వచ్ఛభారత్ లో చైర్మన్ సెక్రటరీ కమిటీ సభ్యులు అసోసియేషన్ అధ్యక్షులు కాసేపు చీపుర్లతో మార్కెట్ ప్రాంగణాన్ని పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హారిక, అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్, కమిటీ సభ్యులు, సెక్రటరీ వెంకన్న తోపాటు కమిషన్ ఏజెంట్లు పాల్గొన్నారు. బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.బోయిన్పల్లి మార్కెట్ కు వివిధ రాష్ట్రాల నుండి కూరగాయలు ఎగుమతులు దిగుమతులు పెద్ద ఎత్తున జరిగే నేపథ్యంలో మార్కెట్ పరిసర ప్రాంతాలతో పాటు షాపుల వద్ద పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి ఎం.వెంకన్న తెలిపారు. సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్దే ధ్యేయంగా ఐక్యతతోకలిసి వ్యాపారం చేసుకుంటూ,సమస్యలు లేని మార్కెట్ యార్డు గా తీర్చిదిద్ది డమే మా లక్ష్యం అన్నారు.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్లో గంటపాటు పాలకమండలి,అసోసియేషన్, అధికారులు శ్రమ దానం చేశారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సిఇఓ మధుకర్ నాయక్, బోర్డు హెల్త్ సూపరింటెండెంట్ ఆఫ్జల్, దేవేందర్, మహేందర్, మాజీ సభ్యులు పాండు యాదవ్, కృష్ణ రంజిత్, జయరాం, జగదీష్, బోయిన్పల్లి మార్కెట్ యార్డు చైర్ పర్సన్ రాగిరి హారిక, కార్యదర్శి ఎం.వెంకన్న , గ్రేడ్ 2 సత్యనారాయణ, గ్రేడ్ త్రీ మహ్మద్ కాజా, సూపర్వేజర్‌జాంగీర్, పాలకమండలి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నారాయణ,సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్,గౌరవ అధ్యక్షులు సోమదేవేందర్ రెడ్డి,చంద్రారెడ్డి జనరల్ సెక్రటరీ,వైస్ ప్రెసిడెంట్ బాలమల్లు, మిర్యాలశీను, ట్రెజరీ కృష్ణ పికే,సిహెచ్ హనుమంతురావు, జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, పిఎస్కే సతీష్, డిసి. ప్రభాకర్ జీవిఆర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## పరిశుభ్రత తోనే ఆరోగ్యం

### - సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ ) పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ప్రజలు ఉంటారని కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు అన్నారు. గూడూరు రూరల్ మండలం కందలి పంచాయతీలోని చెమిర్తి గ్రామంలో ఆదివారం నాడు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం స్థానిక సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంచాయతీలోని ప్రతి ఒక్కరూ వారి వారి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక పంచాయతీ సిబ్బంది వాలంటీర్లు ఆశా వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్ మరియు గ్రామ ప్రజలతో కలిసి వీధులన్నీ పరిశుభ్రం చేస్తూ స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు.

# జగిత్యాల జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష





జగిత్యాల(ప్రశ్న న్యూస్) అక్టోబర్ 3 న రాష్ట్ర మున్సిపల్, ఐ.టి, శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గ పరిధిలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల పట్టణ పరిధిలోని మల్యాల మండలంలోని నూకపల్లి గ్రామంలో రూ. 280 కోట్లతో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను మొదటి దశలో పట్టణంలోని 3722 మంది నిరుపేద లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో నూతనంగా రూ. 38.4 కోట్లతో నిర్మించిన సమీకృత పోలీస్ కార్యాలయ భవనాన్ని మంత్రి కే.టి.ఆర్. ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. జగిత్యాల పట్టణంలో రూ. 4.50 కోట్లతో నిర్మించిన సమీకృత వెజ్ %--% నాన్ వేజ్ మార్కెట్ ను కేటీఆర్ ప్రారంభించనున్నారని తెలిపారు. అనంతరం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మంత్రి కే.టి.ఆర్, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి రూ.8.50 కోట్లతో నిర్మించిన మాతా శిశు సంరక్షణ కేంద్రం, పైలాన్ లను ప్రారంభోత్సవం చేయనున్నారని కలెక్టర్ తెలిపారు. అలాగే గృహలక్ష్మి పథకం క్రింద లబ్దిదారులకు ఉత్తర్వుల కాపీలను మంత్రి పంపిణి చేస్తారని కలెక్టర్ తెలిపారు.

## ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు శాంతియుత సమ్మె



జగిత్యాల(ప్రశ్న న్యూస్) తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జగిత్యాల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఈ పంచాయతీ) కంప్యూటర్ ఆపరేటర్లు అందరు శాంతియుత సమ్మె నిర్వహించడం జరిగింది. సమ్మె లో భాగంగా జగిత్యాల లో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్,69 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మొత్తం 70మంది సమ్మెలో కార్యాచరణ భాగంగా, నల్ల బ్యాడ్జిలు ధరించి సమ్మెకు కూర్చోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శి గాలిపెల్లి సాంబశివ, జిల్లా అధ్యక్షుడు గొట్టే రమేష్, పల్లికొండ సంతోష్ కుమార్, నర్సింగోజు వెంకట రమణ, నాగమణి, శ్రీధర్, ప్రశాంత్ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# గూడూరు ప్రజలకి ఎంత సేవ చేసినా తక్కువే

# -నా జీవిత కాలం గూడూరు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటా

### -స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పోనక దేవసేనమ్మ



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) గూడూరు ప్రజలకి ఎంత సేవ చేసినా తక్కువే నా జీవిత కాలం గూడూరు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటాస్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పోనక దేవసేనమ్మ అన్నారు. స్వచ్ఛత సేవా హి కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అయినప్పుడే గాంధీజీ కన్న కల స్వచ్ఛభారత్ సహకారం అవుతుందని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పోనక దేవసేనమ్మ తెలిపారు.స్వచ్ఛత సేవ శ్రమదాన కార్యక్రమం తిరుపతి జిల్లా గూడూరు పట్టణం టవర్ క్లాక్ సెంటర్ లో నిర్వహి%శీ%చారు అక్కడ చీపురు పట్టి పరిసరాలను వారు పరిశుభ్రం చేశారు ఈ సందర్భంగా పోనక దేవసేనమ్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛత కార్యక్రమానికి పిలుపునిచ్చారు అన్నారు.గాంధీ జయంతిన ఈ కార్యక్రమం ముగిస్తుంది. ప్రజలందరూ స్వచ్ఛత సేవాకార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇల్లు ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉన్నట్లయితే గాంధీజీ కన్న స్వచ్ఛభారత్ సాకారం అవుతుంది జీవితకాలం గూడూరు ప్రజలకి సేవ చేస్తూనే ఉంటాను ఎందుకంటే గూడూరు ప్రజలకు ఎంత సేవ చేసినా తక్కువే గూడూరు ప్రజలకు సేవ చేసేందుకు నాకు దేవుడు మంచి మార్గం చూపించాలని కోరుకుంటున్నాను అన్నారు...ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిరణ్ కుమార్. మున్సిపల్ కమిషనర్ ,సి ఆర్ రెడ్డి అధినేత డాక్టర్ చెరుకురు రోహిణి , జెవివి అధ్యక్షుడు రాజా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలకు కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి మరోసారి పిలుపు వచ్చింది. ఈ నేపథ్యంలో షర్మిల ఢిల్లీ వెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ సారి పర్యటనలో కాంగ్రెస్‌లో తమ పార్టీ విలీనానికి సంబంధించి పూర్తిస్థాయి స్పష్టత రానుందని వైఎస్సార్‌టీపీ వర్గాలు తెలిపాయి. పార్టీ విలీనం యత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పార్టీ విలీనానికి సెప్టెంబరు 30ని డెడ్‌లైన్‌గా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ మేరకు పలు ప్రయత్నాలు జరిగాయి. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు పావులు కదిపినట్లు సమాచారం. షర్మిలతో సంప్రదింపులు జరిపారని, పార్టీ అధిష్ఠానం పెద్దలతోనూ మాట్లాడించినట్లు తెలుస్తోంది. షర్మిల విలీనంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రయోజనం కలుగుతుందని అధిష్టానానికి వివరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే షర్మిలను ఢిల్లీకి రావాల్సిందిగా కాంగ్రెస్ అధిష్టానం ఆహ్వానించినట్లు సమాచారం. వాస్తవానికి కాంగ్రెస్‌లో వైఎస్సార్‌టీపీ విలీనానికి స్థూలంగా అంగీకారం కుదిరిందని, తెలంగాణ స్థానికతే షర్మిల కోరుతుండడం మొత్తం ప్రక్రియలో చిక్కుముడిగా మారిందనే వాదన వినిపిస్తోంది.తాను పాలేరు నుంచి పోటీ చేస్తానంటూ అధిష్ఠానం ముందు ఆమె ప్రతిపాదించారు. అయితే షర్మిల సేవలను ఏపీలోనే వాడుకోవాలని, తెలంగాణ కాంగ్రెస్ నుంచి వద్దని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఆయన వర్గం నేతలు మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అలాగే షర్మిల కూడా ఒక మెట్టు దిగి పాలేరు నుంచి పోటీ ప్రతిపాదనను విరమించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం సీటు ఇవ్వాలన్న ప్రతిపాదనను ఆమె చేసే అవకాశం ఉన్నట్లు వైఎస్సార్‌టీపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ లో తన పార్టీ విలీనంపై ఈనెల 30వ తేదీలోగా ఏ విషయం ప్రకటించాలని షర్మిల డెడ్ లైన్ ప్రకటించిన విషయం తెలిసిందే. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో షర్మిల పార్టీ విలీనం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఇదే విషయమై షర్మిల కూడా బెంగుళూరుకు వెళ్లి కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో చర్చలు కూడా జరిపారు.

తర్వాత ఢిల్లీలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కూడా భేటీ అయ్యారు. విలీనానికి అవసరమైన ఏర్పాట్లు అన్నీ అయిపోయాయి ఇక విలీనం ప్రకటన చేయటం ఒక్కటే మిగిలిందనే అంతా అనుకున్నారు.అయితే తెరవెనుక ఏం జరిగిందో కానీ ఎప్పటికప్పుడు విలీనం ప్రకటన వాయిదాలు పడుతునే ఉంది. చివరకు ఇపుడు విలీనమే అనుమానంగా మారిపోయింది. షర్మిల వల్ల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ప్రయోజనం ఉండదని.. ఆమె చేరిక వల్ల బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ సెంటిమెంట్ ను మరోసారి రెచ్చగొట్టే అవకాశం ఉందని అందుకే చేర్చుకోవద్దని హైకమాండ్‌కు రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ నేతలు తేల్చిచెప్పేశారు. చివరికి కాంగ్రెస్ హైకమాండ్ షర్మిలకు అటు ఓకే కానీ టు నో అని కానీ చెప్పలేదు. అలా నాన్చడంతో షర్మిల తదుపరి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నదానిపై నిర్ణయం తీసుకోలేకపోయారు. అయితే తాజాగా గడవు ముగియడంతో షర్మిలకు కాంగ్రెస్ నుంచి పిలుపు వచ్చింది.

# మేనిఫెస్టోతో మ్యాజిక్ చేయనున్న బీఆర్ఎస్

బిడ్డ డెలివరీకి వెళ్లితే కేసీఆర్ కిట్, డెలివరీ అయిన తరువాత నగదు అందిస్తోంది ప్రభుత్వం. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళ్లు అందిస్తోంది. పండుటాకుల నుంచి పుట్టే బిడ్డ వరకూ అందరికీ స్కీములు అమలు చేస్తోంది. లబ్దిదారుల్లో అన్ని వయసులవారూ ఉన్నారు. కొన్ని అంశాల్లో తప్పితే, అనేక సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తోంది. సంక్షేమ పథకాలకు నిధులు సరిపోకపోవడంతో భూములను అమ్మేసి సమకూర్చుకుంటోంది. సంక్షేమ పథకాలు భారీగా అమలు చేస్తున్నా గెలుస్తుందా అన్న అనుమానాలు బీఆర్ఎస్ నేతల్లో ఉంది.

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ప్రజల్లో విపరీతమైన స్పందన వస్తోంది. దీంతో అప్రమత్తమైన సర్కార్, మహిళలు, ఉద్యోగులే లక్ష్యంగా కొత్త పథకాలను ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆసరా పింఛన్ల పెంపు, రైతు బంధు కింద ఇచ్చే ఆర్థిక సాయం పెంపు తదితరాంశాలను ఎన్నికల ప్రణాళికలో ఆయన చేర్చనున్నట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

### తటస్థ ఓటర్ల కోసమే

కర్ణాటక తరహాలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు సైకిళ్లు, శానిటరీ న్యాప్‌కిన్లు ఉచితంగా పంపిణీ చేసే ప్రతిపాదనను పార్టీ పరిశీలిస్తోంది. ఇటీవలే సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ ప్రకటించారు. దసరా నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం టిఫిన్లు కూడా అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఉన్న పథకాలతో పాటు కొత్త పథకాలు ప్రకటించడం ద్వారా ఉన్న ఓటర్లతో పాటు తటస్థ ఓటర్లను తమవైపు తిప్పుకోవచ్చు అనేది బీఆర్ఎస్ తాజా వ్యూహంగా తెలుస్తోంది. ఉన్న పథకాలకే డబ్బు సరిపోవట్లేదు, మరి కొత్తవి ప్రకటిస్తే, వాటి అమలుకు ఎంత ఖర్చవుతుందని లెక్కలు వేస్తున్నట్లు సమాచారం.

# ఆరోపణలు కాదు ఆధారాలు చూపండి

హత్య వెనక భారత్ ఉందని ఆరోపిస్తున్న కెనడా ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం అంశంలో కెనడా ప్రభుత్వం చూసీ చూడనట్లు వ్యవహరించడమే ప్రస్తుతం భారత్ కెనడాల మధ్య సంబంధాలు చెడిపోవడానికి కారణమని ఆరోపించారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్‌పై ఆరోపణలు చేయడం కాదని.. భారత్ పాత్ర ఉందని నిరూపించే ఏవైనా ఆధారాలు ఉంటే చూపించాలని కెనడాను నిలదీశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల కోసం అమెరికా వెళ్లిన జైశంకర్ తాజాగా వాషింగ్టన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. కెనడా చేస్తున్న ఆరోపణలకు సంబంధించి వారి వద్ద సమాచారం ఉంటే దాన్ని పరిశీలించేందుకు భారత్ సిద్ధంగా ఉందని భారత్ ఏమీ తలుపులు మూసుకుని కూర్చోలేదని గట్టిగా బదులిచ్చారు. కానీ కెనడా మాత్రం ఆ ఆరోపణలకు సంబంధించిన వివరాలు ఇవ్వడం లేదని జై శంకర్ తెలిపారు. ఈ అంశంపై ఇరు దేశాల ప్రభుత్వాలు చర్చలు జరిపి విభేదాలను పరిష్కరించుకోవాల్సి అవసరం ఉందని గుర్తు చేశారు.ఉగ్రవాదం, అతివాదంపై కెనడా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో భారత్ చాలా కాలంగా సమస్యలు ఎదుర్కొంటోందని జై శంకర్ మండిపడ్డారు. రాజకీయంగా లబ్ధి, ఒత్తిళ్లు, ఇతర కారణాలతో కెనడా ఉగ్రవాదం పట్ల చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. భారత్‌లో నేరాలు, దాడులకు పాల్పడిన వారు కెనడాలో ఉన్నారని వారిని అప్పగించాలని ఎన్నోసార్లు కెనడాను కోరినా ఆ దేశం పట్టనట్టు వ్యవహరించిందని ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉన్నవారు కొందరు కెనడాలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనేది నిజమని జైశంకర్ స్పష్టం చేశారు.ఇక కెనడాలో భారత దౌత్య కార్యాలయాలపై దాడులు జరిగాయని భారత ఉద్యోగులను చంపేస్తామని బెదిరింపులు వస్తున్నాయని జై శంకర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఇది సాధారణ పరిస్థితిగా పరిగణించాలా ఇలాంటి పరిస్థితే మిగితా దేశాలకూ వస్తే వారు ఎలా స్పందిస్తారని ప్రశ్నించారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పేరుతో దౌత్యవేత్తలపై బెదిరింపులు ఏ మాత్రం ఉపేక్షించేవి కావని తేల్చి చెప్పారు. ఫ్రీడం ఆఫ్ స్పీచ్ గురించి భారత్‌కు ఇతరులు నేర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. స్వేచ్ఛ పేరుతో హింస జరిగితే ఆ స్వేచ్ఛను దుర్వినియోగం చేసినట్లేని జైశంకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# చంద్రబాబు అరెస్ట్‌పై నిరసన

ఉన్న చంద్రబాబే స్వయంగా ఒక్కరోజు దీక్ష చేపట్టనుండగా ఆయన సతీమణి భువనేశ్వరి కూడా రాజమండ్రిలోని క్యాంప్ సైట్‌లో ఒక్క రోజు నిరహార దీక్షకు కూర్చొనున్నారు. అయితే చంద్రబాబు, భువనేశ్వరిల దీక్షలకు మద్దతుగా ఢిల్లీలో నిరాహార దీక్ష చేపట్టాలని లోకేష్ నిర్ణయించారు. టీడీపీ ఎంపీ కనకమేడల నివాసంలో లోకేశ్ దీక్షకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ దీక్షలో టీడీపీ ఎంపీలతో పాటు, ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న పార్టీ నేతలు పాల్గొనబోతున్నారు. ఇదిలాఉంటే, నేడు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద టీడీపీ నాయకురాలు నందమూరి సుహాసిని నిరసన దీక్ష చేపట్టేందుకు సిద్ధమయ్యారు.ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అరెస్టును నిరసిస్తూ గాంధీ జయంతి రోజున జైలులోనే నిరసన దీక్ష చేపట్టాలని చంద్రబాబును కోరామని, అందుకు ఆయన ఓకే అన్నారని తెలిపారు. భువనేశ్వరి కూడా నేడు రాజమహేంద్రవరంలో దీక్షలో కూర్చుంటారని వివరించారు. వీరికి సంఘీభావంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో దీక్షలు చేపట్టాలని ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు. అలాగే, నేడు సాయత్రం 7 గంటలకు ఐదు నిమిషాలపాటు ఇంట్లోని లైట్లు ఆఫ్ చేసి కొవ్వొత్తులతో నిరసన చేపట్టబోతున్నట్టు అచ్చెన్న తెలిపారు.

# ఈసారి కురుక్షేత్రమే

ఎప్పుడూ అనుకుంటానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.అధికారం కోసం అర్రులు చాచనని తనకు చాలా బెదిరింపులు వచ్చాయని, కదన రంగం నుంచి పారిపొమ్మన్నారని ఆయన తెలిపారు. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఓటు చీలకూడదని అంటున్నానని మనం, మన పార్టీల కంటే ఈ రాష్ట్ర నేల చాలా ముఖ్యమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్ర యువత, ఎంతో విలువైన దశాబ్ద కాలం కోల్పోయారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ అభ్యర్థుల నియామక ప్రక్రియలో అనేక ఇబ్బందులు వున్నాయని పవన్ చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఓట్లు చీలనివ్వనని చెప్పానని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వాన్ని కిందకు దించడమే మా లక్ష్యమని ఎన్నికల తర్వాత టీడీపీ, జనసేన ప్రభుత్వమే వస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఎందరికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. వైసీపీ ప్రభుత్వం చెప్పే అభివృద్ధి ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. జగన్ అద్భుతమైన పాలకుడైతే నాకు రోడ్డుపైకి వచ్చే అవసరం లేదన్నారు. ఈ దేశ ప్రధానికి జగన్ గురించి తెలియదా ఆయన వేల కోట్ల అవినీతి చేసినట్లు రుజువైందని పవన్ తెలిపారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారని ఆయన వెల్లడించారు.సమాఖ్య స్ఫూర్తి కోసం ఎన్నికైన ప్రభుత్వాన్ని గౌరవించాలి కదా అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అధికార మదం వున్న వైసీపీ నేతలను ఎలా ఎదర్కోవాలో నాకు తెలుసునని ఆయన స్పష్టం చేశారు. మూడు తరాలుగా రాజకీయాలు చేసే వ్యక్తితో పోరాటం చేస్తున్నానని పవన్ చెప్పారు. సమాఖ్య స్ఫూర్తి కోసం ఎన్నికైన ప్రభుత్వాన్ని గౌరవించాలి కదా అని జనసేనాని అన్నారు. డబ్బు మీద, నేల మీద తనకు ఎప్పుడూ కోరిక లేదని డబ్బుకు అమ్ముడుపోయానని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన నైతిక బలంతోనే ఎంతో బలమైన జగన్‌తో గొడవ పెట్టుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి పదవి కోసం తాను వెంపర్లాడనని పవన్ తేల్చిచెప్పారు. వైసీపీ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని ఓట్లు కొనేందుకు తన దగ్గర డబ్బు లేదన్నారు. బైజూస్‌ను బత్తాయి జ్యూస్‌లా పిండేశారని, వైసీపీ హయాంలో 3.88 లక్షల మంది విద్యార్థులు డ్రాప్‌ఔట్ అయ్యారని పవన్ తెలిపారు. మీరు చేసిన గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వే నిజమా కాదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో వేలమంది పిల్లలు ఎందుకు చనిపోయారో శ్వేతపత్రం ఇవ్వాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు.ఇసుక దోపిడీ, అవినీతి గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లామని అనుకున్నానని ఆయన చెప్పారు. యువతకు అవకాశాలు కల్పించే దిశగా పనిచేస్తానని హామీ ఇస్తున్నానని పవన్ తెలిపారు. 20 ఏళ్లు దాటాక సొంతకాళ్లపై నిలబడాలని యువత కోరుకుంటారని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగి కష్టం తనకు బాగా తెలుసునని తాను ఎలాంటి వాడినో పదేళ్లుగా మీరు చూస్తున్నారని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఉద్యోగం రానివారికి నిరుద్యోగ భృతి ఇప్పించేందుకు ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కృష్ణా జిల్లాల్లో 86 ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలు వున్నాయని పవన్ తెలిపారు. కృష్ణా జిల్లా ప్రజలకు ఇంటింటికీ తాగునీరు ఇస్తామని జీవితంలో కింద నుంచి వచ్చిన వారికి ఆత్మగౌరవం వుంటుందని ఆయన పేర్కొన్నారు. దేశభక్తి వున్నవారు రాజకీయ నాయకులైతే ఎలా వుంటుందో చూపిస్తామని పవన్ చెప్పారు. అవనిగడ్డలో అడ్డగోలుగా ఇసుక దోపిడీ జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రత్యేక హోదా కోసం ప్రధానితో , ప్రత్యేక ప్యాకేజ్ ఎలా తీసుకుంటారని చంద్రబాబుతో విభేదించానని ఆయన గుర్తుచేశారు. తాను అసెంబ్లీలో వుంటే పరిస్థితి వేరుగా వుండేదని తాను ఎక్కడికీ పారిపోను, ఇక్కడే వుంటానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈసారి సరైన వ్యక్తులను గెలిపించుకోకుంటే ఓ తరం నష్టపోతుందని ఆయన హెచ్చరించారు. జగన్ ముద్దుమురిపాలతో పదేళ్లు జనంలో తిరిగారని పవన్ చురకలంటించారు. ప్రజలు జగన్‌ను దేవుడని మొక్కారని, ఆయన దయ్యమై పీడిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# టీఎస్‌పీఎస్సీని ఎందుకు రద్దు చేయలేదు.?

రాజకీయ పునరావాస కేంద్రంగా టీఎస్‌పీఎస్సీ మారిపోయిందని, రాజకీయాల్లో పదవులు ఇవ్వలేనివారికి టీఎస్‌పీఎస్సీ సభ్యులుగా అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. గుమస్తా స్థాయి లేనివారి ఆధ్వర్యంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తే తప్పులే జరుగుతాయని విమర్శించారు. ఈ నిర్లక్ష్యానికి ముమ్మాటికీ కేసీఆర్, కేటీఆర్‌లే కారణమని అన్నారు.టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలు, గ్రూప్-1 పరీక్షపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కేసీఆర్ ఎందుకు సమీక్ష చేయడం లేదని రేవంత్ ప్రశ్నించారు. ప్రభుత్వం తీరు వల్ల విద్యార్థులు, అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి కొత్తవారిని నియమించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను కేసీఆర్ అసలు పట్టించుకోవడం లేదని, కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తే అన్ని సమస్యలు తీరుతాయన్నారు. నిరుద్యోగుల పోరాటానికి కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని తెలిపారు. గ్రూప్-1 మళ్లీ నిర్వహించడం వల్ల ఎన్నో ఏళ్లుగా కష్టపడి ప్రిపేర్ అయిన అభ్యర్థుల శ్రమ వృథా అయిందన్నారు. నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తూ ఉంటుందని, న్యాయం జరిగే వరకు వదిలిపెట్టబోమని రేవంత్ తెలిపారు. పేపర్ లీకేజీలు బయటపడిన సమయంలోనే టీఎస్‌పీఎస్సీని రద్దు చేసి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని, ప్రభుత్వ ఆలసత్వం వల్లనే అభ్యర్థులు నష్టపోతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని, దీని వల్ల ప్రభుత్వంపై నిరుద్యోగులకు నమ్మకం పోయిందన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలని నిరుద్యోగులు, విద్యార్థులు రోడ్లపైకి వచ్చి డిమాండ్ చేస్తున్నారని, ఇలాంటి పరిస్తితి రావడం దురదృష్టకరమన్నారు. తక్షణమే టీఎస్‌పీఎస్సీని రద్దు చేసిన కొత్త బోర్డును ఏర్పాటు చేయాలి డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీల వెనుక కేసీఆర్, కేటీఆర్ ఉన్నారని, వారి కనుసన్నల్లోనే జరిగిందన్నారు. ఇద్దరూ కలిసి వేల కోట్లకు పేపర్లను అమ్ముకుని 35 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారన్నారు. రెండోసారి నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో 258 ఓఎంఆర్ షీట్లు ఎలా వచ్చాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# గగనతలంలో గందరగోళం

గుర్రైన అంశంపై ఎయిర్ ఫోర్స్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ గగనతలం మీదుగా ఇటీవల ప్రయాణించిన 20 విమానాలు జీపీఎస్ స్పూఫింగ్‌కు గురయ్యాయని అధికారులు వెల్లడించారు. దీంతో తాము ఎక్కడ ఉన్నామో? ఎటు వెళుతున్నామనే విషయం తెలియక గందరగోళానికి గురయ్యామని సదరు విమానాల పైలట్లు తెలిపారు. తమ లొకేషన్ వివరాల గురించి ఇరాన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులను అడిగి తెలుసుకున్నామని వివరించారు. అప్పుడు సమయం ఎంతవుతోందనే విషయంపైనా కాసేపు గందరగోళం నెలకొందని పేర్కొన్నారు.విమాన ప్రయాణాల్లో నేవిగేషన్ వ్యవస్థ కీలకం టేకాఫ్ నుంచి ల్యాండింగ్ వరకు ప్రతీ క్షణం జీపీఎస్‌తో అనుసంధానమై పైలట్లకు మార్గం చూపుతుంది. ప్రయాణ మార్గంలో వివిధ దేశాల జీపీఎస్ వ్యవస్థలతో అనుసంధానం అవుతూ విమానానికి దారి చూపుతుంది. అయితే, ఇరాన్‌లో జీపీఎస్ స్పూఫింగ్ జరిగిందని, ఫ్లైట్ నేవిగేషన్ వ్యవస్థ తప్పుడు సంకేతాలను చూపించిందని పైలట్లు తెలిపారు. సాధారణ ప్రయాణికుల విమానాలపై ఇలాంటి దాడి అత్యంత అరుదుగా జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దాడికి గుర్రైన విమానాల్లో బోయింగ్ 777, 737, 747 సహా పలు ప్రైవేటు విమానాలు కూడా ఉన్నాయి. అయితే, ఇరాన్ ఏటీసీ అధికారుల సూచనలతో ఈ విమానాలకు ముప్పు తప్పిందని సమాచారం. కేవలం 15 రోజుల వ్యవధిలో 20 విమానాలపై ఇలా దాడి జరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మరోమారు ఇలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఇందులో శాన్‌ఫ్రాన్సిస్కో, ఇస్తాంబుల్, బాకు, లండన్ వంటి నగరాలకు వెళ్లే భారతీయ విమానయాన సంస్థలు ఎయిరిండియా, ఇండిగో, విస్తారా విమానాలు ఇరాన్ గగనతలం మీదుగా వెళ్తుంటాయి. దీని గురించి డీజీసీఏ, సదరు ఎయిర్‌లైన్స్ స్పందించడానికి నిరాకరించాయి. యూఎస్ రేడియో టెక్నికల్ కమిషన్ ఫర్ ఆస్ట్రోనాట్స్ ప్రకారం 'శాటిలైట్ సిగ్నల్‌ని రహస్యంగా మార్చడం, మానిప్యులేటెడ్ చేయడం వల్ల శాటిలైట్ సిగ్నల్‌తో జీపీఎస్ రిసీవర్ ఒక తప్పుడు ప్రదేశం, సమయాన్ని చూపడాన్ని' స్పూఫింగ్ అంటారు.

# దేశంలోనే తొలి సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ ప్రారంభం

ఏర్పాటు చేశారు. ఇది దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్. అవుటర్ రింగ్ రోడ్డుపై నార్సింగి-గండిపేట మార్గంలో 4.25 మీటర్ల వెడల్పుతో మూడు లేన్లలో దీన్ని నిర్మించారు. ఈ ట్రాక్ నిర్మాణానికి రూ.100 కోట్ల వ్యయం అయినట్టు తెలుస్తోంది. ఈ ట్రాక్ పై సోలార్ రూఫ్ ఉండడం వల్ల ఇది సూర్యరశ్మిని ఉపయోగించుకుని 16 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది. ట్రాక్ పొడవునా కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. ట్రాక్ మధ్యలో ఫుడ్ కోర్టులు, రెస్ట్ రూమ్స్, తాగునీటి సదుపాయాలు, సైకిల్ రిపేర్ షాపులు, కిరాయికి సైకిళ్లు ఇచ్చే స్టోర్లు కూడా ఏర్పాటు చేశారు. ట్రాక్ పొడవునా పూల మొక్కలు కనువిందు చేస్తాయి. ఈ ట్రాక్ ను ప్రారంభించిన సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గతంతో పోల్చితే ఇప్పుడు ప్రజలు సుఖజీవనానికి అలవాటు పడుతున్నారని వెల్లడించారు. ఆదాయం పెరిగే కొద్దీ బండ్లు, కార్లు వస్తున్నాయని, హైదరాబాదులోని పెద్ద అపార్ట్ మెంట్లలో ఉండేవారికి ఒక ఇంట్లోనే రెండు కార్లు ఉంటున్నాయని వివరించారు. అలాంటివారికి శారీరక శ్రమ ఏముంటుందని అన్నారు. సైక్లింగ్ ద్వారా ఎంతో వ్యాయామం లభిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సైక్లింగ్ ట్రాక్ తో ఎవరికి లాభం? ఇక్కడివారికే ఇది ఉపయోగపడుతుంది అని అంటున్నారని, కానీ ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని అన్నారు.

ముమ్మందు ఇలాంటివే మరిన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అంతర్జాతీయ సైక్లింగ్ రేసులు కూడా ఇక్కడ జరగొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. దక్షిణ కొరియాలో ప్రపంచంలోనే మొట్టమొదటి సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారని, తమ బృందం అక్కడికి వెళ్లి పూర్తిగా అధ్యయనం చేసి వచ్చిందని వెల్లడించారు. కొరియా సైక్లింగ్ ట్రాక్ లో కొన్ని లోపాలను తమ బృందం గుర్తించిందని, అలాంటి లోపాలు లేకుండా హైదరాబాదులో సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ నిర్మించామని కేటీఆర్ చెప్పారు.

# నమో అంటే నమ్మించి మోసం చేయడం

ఉపసంహరించుకోవాలని మోదీని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అంటే రాష్ట్ర ప్రజలకు నమ్మకం అని, అందువల్లే రెండు పర్యాయాలు ఆయనను గెలిపించుకున్నారని ఇది చూసి ఓవర్వలేక ప్రధాని మోదీ రాష్ట్రానికి వచ్చి డ్రామాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. మార్పు కోరుకుంటోంది తెలంగాణ ప్రజలు కాదు.. జాతీయస్థాయిలో అధికార మార్పు కావాలని కోరుతోంది దేశ ప్రజలు అని కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ స్టీరింగ్ కేసీఆర్ చేతిలోనే పదిలంగా ఉందని, కానీ బీజేపీ స్టీరింగ్ అదాని చేతిలోకి వెళ్లిపోయిందంటూ ఎద్దేవా చేశారు. రైతుల గురించి, వారి శ్రేయస్సు గురించి మాట్లాడే నైతిక అర్హత ప్రధాని మోదీకి లేదన్నారు. మీరు కిసాన్ సమాన్ కింద ఇచ్చింది కేవలం నామమాత్రం కానీ చిన్న రాష్ట్రమైన తెలంగాణ కొత్త రాష్ట్రమైనప్పటికీ 70 లక్షల మంది రైతులకు 72 వేల కోట్లను నేరుగా ఖాతాల్లో వేసిన విషయం తెలుసుకుంటే మంచిదని ప్రధాని మోదీకి మంత్రి కేటీఆర్ హితవు పలికారు. రైతులకు రుణమాఫీ జరగనే లేదని మాట్లాడటం మిలియన్ డాలర్ జోక్ అన్నారు. కొత్త రాష్ట్రానికి నిధులు ఇవ్వకపోగా, జరుగుతున్న అభివృద్ధిని మోదీ సహా బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారని పలుమార్లు బీఆర్ఎస్ నేతలు అన్నారు.ఒక కొత్త రాష్ట్రం రెండుసార్లు రైతుల రుణమాఫీకి నడుం బిగించిన ఏకైక సందర్భం తెలంగాణలోనే ఆవిష్కృతమైందని, స్వతంత్ర భారత చరిత్రలోనే ఇది తొలిసారి అన్నారు. అన్నదాత అప్పులు మాఫీ చేసిన జైకిసాన్ ప్రభుత్వం మాది. కార్పొరేట్ దోస్తులకు 14.5 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసిన నై కిసాన్ సర్కారు మీదంటూ మోదీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. విభజన హామీలను పదేళ్లపాటు పాతరేసి మీ ఎన్నికల హామీలను గాలికి వదిలేసి ఓట్ల వేటలో ఇప్పుడొచ్చి మాట్లాడితే నమ్మేదెవరు అని ప్రశ్నించారు. ప్రాజెక్టులు వల్ల చుక్క నీరు రాలేదనడం మీ అవివేకానికి నిదర్శనం. తెలంగాణలో సాగుతోంది సాగునీటి విప్లవం కొనసాగుతోందన్నారు. తెలంగాణ రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేక చేతులెత్తేసిన మీరు మా గురించి మాట్లాడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కొనమంటే నూకలు తినమన్న మీ కేంద్ర పెద్దల మాటలు తెలంగాణ రైతులు మరిచిపోలేదన్నారు. నిన్న కాళేశ్వరం అయినా నేడు పాలమూరు ప్రాజెక్టు అయినా ప్రపంచ సాగునీటి చరిత్రలోనే అతి గొప్ప మానవ నిర్మిత అద్భుతాలు. వీటిపై మీ ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలు అని కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేశారు.

# తెలంగాణలో వచ్చేది 'చెప్పింది చేసే ప్రభుత్వమే'

కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల బతుకులు బాగుపర్చేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు.పేదలకు గ్యాస్, ఇళ్లు ఉచితంగా ఇస్తున్నామని మోదీ చెప్పారు. ఢిల్లీలో ఓ సోదరుడు ఉన్నాడనే నమ్మకాన్ని తెలంగాణ సోదరీమణులుకు కల్పించే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు మోదీ. మహిళల జీవితాలను మెరుగుపర్చేందుకు అనేక చర్యలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగానే మహిళా బిల్లును ఆమోదించుకున్నామన్నారు. 2014కు ముందు కేవలం 2400 కిలోమీటర్ల నేషనల్ హైవేలు ఉండేవని ఈ పదేళ్లలోనే బీజేపీ ప్రభుత్వం 2500 కిలో మీటర్ల నేషనల్ హైవేలను నిర్మించామన్నారు.రైతులను తెలంగాణ ప్రభుత్వం మభ్యపెడుతోందంటూ మోదీ ఆరోపించారు. సాగునీటి పథకాల పేరుతో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. సాగునీటి కాలువల పేరుతో తెలంగాణ ప్రభుత్వం గొప్పలకు పోతోంది. కానీ ఆ కాలువల్లో అసలు నీరు ఉండదు అంటూ విమర్శించారు. రైతు రుణమాఫీ హామీ ఇచ్చినా తెలంగాణ సర్కారు అమలు చేయలేదన్నారు. రుణమాఫీ చేయకపోవటంతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో తమ ప్రభుత్వం లేకున్నా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైతుల కోసం రామగుండం ఫెర్టిలైజర్స్‌ను తెలిపించాన్నారు. రైతులకు సరసమైన ధరలకే ఎరువులను అందిస్తున్నామని చెప్పారు.కాసేపటి క్రితమే పసుపు బోర్డు ప్రకటించుకున్నామని తెలిపారు. పసుపు రైతులను ఆదుకునేందుకు ఇప్పటి వరకు బోర్డు లేదు. తెలంగాణ రైతులకు పసుపు బోర్డు మేలు కలిగిస్తోందన్నారు. ములుగు జిల్లాలో 900 కోట్లతో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిర్మించనున్నట్టు ప్రకటించామన్నారు. దానికి ఆదివాసి దేవతలైన సమ్మక్క సారక్క పేరును పెట్టినట్టు తెలిపారు. కళలు, సంస్కృతికి తెలంగాణ పెట్టింది పేరని మోదీ చెప్పారు. ఈ హస్తకళలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయన్నారు. తెలంగాణ హస్తకళలకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉంది. విశ్వకర్మ యోజన ద్వారా కులవృత్తులు, హస్తకళల వారికి ప్రోత్సాహం అందిస్తున్నామని మోదీ చెప్పుకొచ్చారు.

## ఎన్ఎస్ఎస్ విభాగంలో జాతీయ అవార్డు గ్రహీత పరశురాములుకు మంత్రి ఎర్రబెల్లి అభినందనలు

పాలకుర్తి: జాతీయ సేవా పథకం విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాలకుర్తి మండలం గూడూరు వాసి గుండె పరశురాములు జాతీయ అవార్డు స్వీకరించారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అతను జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పరశురాములును రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభినందించారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ విభాగంలో తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన పరశురాములును మంత్రి ఎర్రబెల్లి హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని అభినందించారు. చిన్న వయసు, అందునా చదువుకునే రోజుల నుంచే సేవా భావం పెంపొందడం గొప్ప విషయమని మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా ఈ నెల 29 న రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకొన్న అవార్డును, సర్టిఫికెట్‌ను పరశురాములు మంత్రికి చూపించారు. పరశురాములు ప్రస్తుతం %వీదీూ% చదువుతున్నాడు.

## మల్లంపల్లి సాయిబాబా మందిరానికి మంత్రి ఎర్రబెల్లి రూ.50 వేల విరాళం

పాలకుర్తి: జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామంలోగల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో అక్టోబర్ 21 నుంచి 23 వరకు మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్టాపన, దేవాలయ ప్రారంభ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని గ్రామస్తులు మంత్రిని కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయం కోసం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనకు తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన గ్రామస్తులను మంత్రి అభినందించారు. గ్రామంలో దేవాలయ అభివృద్ధికి తాను ఎప్పుడూ సహకరిస్తామని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో మందిర నిర్వాహకులు సెలువోజు చంద్రమౌళి, హేమలత, పోశాల వెంకన్న, గర్వాంధుల మల్లేష్ తదితరులు ఉన్నారు.

## కాబోయే భర్తతో కలిసి పార్కుకు వెళ్లిన మహిళ.. కోరిక తీర్చాలంటూ వేధించిన యూపీ పోలీసులు

లక్నో: కాబోయే భర్తతో కలిసి పార్కుకు వెళ్లిన మహిళను పోలీసులు లైంగికంగా వేధించారు. కోరిక తీర్చాలంటూ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. అలాగే భారీగా డబ్బులు డిమాండ్ చేశారు. చివరకు రూ.1000 బలవంతంగా పేటీఎం ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 13న నోయిడాకు చెందిన 22 ఏళ్ల మహిళ, 23 ఏళ్ల కాబోయే భర్తతో కలిసి ఘజియాబాద్‌లోని సాయి ఉపవన్ పార్క్‌ను సందర్శించింది. పోలీస్ రెస్పాన్స్ వాహనంలో విధులు నిర్వహించే ముగ్గురు పోలీసులు ఆ జంటను వేధించారు. కాబోయే భర్త చెంపపై కొట్టారు. కోరిక తీర్చాలని ఆ మహిళను పోలీస్ కానిస్టేబుల్ రాకేష్ కుమార్ బలవంతం చేశాడు.

అలాగే ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ జంటను విడిచిపెట్టేందుకు ఒక పోలీస్ పది వేలు మరో పోలీస్ ఏకంగా రూ.5.5 లక్షలు డిమాండ్ చేశాడు. ఆ జంటను సుమారు మూడు గంటలపాటు వేధించారు. చివరకు ఆ మహిళ మొబైల్‌లోని పేటీఎం యాప్ నుంచి రూ.1,000 ట్రాన్స్‌పర్ చేసుకుని విడిచిపెట్టారు. అంతటితో ఆగని ఆ పోలీసులు ఆ మహిళను ఆ తర్వాత కూడా వేధించారు. సెప్టెంబర్ 19న రాకేష్ కుమార్ ఆమెకు ఫోన్ చేశాడు. తన కోరిక తీర్చాలని అసభ్యంగా మాట్లాడాడు. ఆమె ఆ కాల్‌ను రికార్డ్ చేసింది. సెప్టెంబర్ 22న ఆ ముగ్గురు ఆమె ఇంటికి వెళ్లారు. దీంతో పోలీసుల వేధింపులకు ఆ మహిళ విసిగిపోయింది. అత్యవసర నంబర్‌కు కాల్ చేసింది. కాగా, మహిళ నుంచి విషయం తెలుసుకున్న ఘజియాబాద్ పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేశారు. ఆమెను లైంగికంగా వేధించిన పోలీసులపై పలు సెక్షన్ల కింద సెప్టెంబర్ 28న కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ముగ్గురు నిందితులైన కానిస్టేబుల్ రాకేష్ కుమార్, హెూంగార్డు దిగంబర్ కుమార్‌తోపాటు మరో వ్యక్తి కోసం వెతుకుతున్నారు. పోలీస్ కానిస్టేబుల్ రాకేష్ కుమార్‌ను సస్పెండ్ చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. హెూంగార్డ్‌పై చర్యల కోసం ఆ విభాగానికి లేఖ రాసినట్లు చెప్పారు.

# నేరగాళ్లు, దొంగల నిలయం వైసీపీ ప్రభుత్వం'

- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం
- అక్రమ అరెస్టులు..కోర్టులో నిలబడవు.
- జగన్ ఎన్ని కుట్రలు చేసిన విజయం టిడిపిదే
- కక్షసాధింపుతోనే చంద్రబాబు అరెస్టు
- చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి
- వెంటనే వైకాపా ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి
- చంద్రబాబు నిర్దోశిగా బయటకురావాలని ఓజిలి లో ప్రత్యేకపూజలు



ఓజిలి ( ప్రశ్న న్యూస్) వైసీపీ ప్రభుత్వం ఇసుక మాఫియా, మట్టి మాఫియా,ఆర్థిక నేరగాళ్లకు, దొంగలకు మహిళలను వేధించే వారికి నిలయంగా మారిందని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తెలిపారు.చంద్రబాబు త్వరగా విడుదల కావా లని కోరుతూ చంద్రబాబును కక్షపూరితంగానే అరెస్టు చేశారని,అందుకు కారణమైన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఆయన బృందానికి మంచి బుద్ధి ప్రసాదించాలని, తమ నాయకుడు నిర్దోషిగా బయటకు రావాలని ఆదివారం మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఓజిలి మండల కేంద్రంలోని అరుంధతి వాడ లోని వెలసియున్న మాతమ్మ దేవాలయంలో భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి మాతమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి దిష్టి టెంకాయలను కొట్టి పెద్ద సంఖ్యలో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జగన్ ప్రభుత్వం పెట్టిన కేసులన్నీ తొలగిపోయి చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని దేవుళ్ళను వేడుకున్నారు.ప్రతి ఇంటికి వెళ్లి బాబుతో మేము అనే నినాదంతో ప్రతి ఇంటికి వెళ్లి పాంప్లెట్ అందజేసి వైకాపా ప్రభుత్వం అవినీతి ని వివరించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి కంపు కొడుతుందని మీ వాటా ఎంత మా వాటా ఎంత అనే రీతిలో వైకాపా ప్రభుత్వం ఉందని, మండలంలో సిమెంట్ రోడ్ లేదని, పేద ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారని ఇలాంటి అవినీతి ప్రభుత్వాన్ని తుంగలో తొక్కాలని ఆయన అన్నారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ప్రాణహాని ఉందని స్పష్టంగా అర్థం అవుతోంది. ఆయనకు ఏం జరిగినా ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంది అని అన్నారు. అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తాం. ప్రజా క్షేత్రంలో చంద్రబాబును రక్షించుకోవడానికి ఎంతటి త్యాగానికైన సిద్ధపడదామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ పెద్ద కుంభకోణం అని ప్రచారమే తప్ప ఇందులో ఎలాంటి వాస్తవం లేదని ఇది కావాలనే రాజకీయ కక్షతో చేసిన పనేనని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమణలు జరిగాయని అక్రమ రిమాండ్ కి పంపింది ఈ ప్రభుత్వం.ఎక్కడ అవినీతి జరిగిందో చెప్పకుండా కేవలం కక్ష పూరితంగా చేస్తున్నారు అని అన్నారు. రేపు అధికారంలోకి రాబోయేది చంద్రబాబు నాయుడు మాత్రమె అని



అన్నారు.చంద్రబాబుకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించి, అపనిందలు తొలగిపోయి అక్రమ కేసులు నుంచి విముక్తి కలగాలని కోరారు. చంద్రబాబును కక్షపూరితంగానే అరెస్టు చేశారని,అందుకు కారణమైన ముఖ్యమంత్రి జగన్ బృందానికి మంచి బుద్ధి ప్రసాదించాలని, తమ నాయకుడు నిర్దోషిగా బయటకు రావాలని దేవుడ్ని వేడుకున్నట్లు చెప్పారు.వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ తిరిగి అధికారంలోకి రావాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించి రాజకీయాల్లో మళ్ళీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వం కక్షపూరిత ధోరణి మార్చుకోవాలని, ఆయనకు సద్బుద్ధిని కలిగించాలని వేడుకున్నట్లు తెలిపారు.
స్కిల్ డెవలప్మెంట్ పెద్ద కుంభకోణం అని ప్రచారమే తప్ప ఇందులో ఎలాంటి వాస్తవం లేదని ఇది కావాలనే రాజకీయ కక్షతో చేసిన పనేనని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమణలు జరిగాయని అక్రమ రిమాండ్ కి పంపింది ఈ ప్రభుత్వం.ఎక్కడ అవినీతి జరిగిందో చెప్పకుండా కేవలం కక్ష పూరితంగా చేస్తున్నారు అని అన్నారు. రేపు అధికారంలోకి రాబోయేది చంద్రబాబు నాయుడు మాత్రమె అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తిరుపతి జిల్లా ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్, తేదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య,ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు ముసులూరు. శ్రీనివాసులు , కోటి,మైలారి శీనయ్య,మల్లికార్జున్ , జయ చంద్రారెడ్డి, ఓజిలి వెంకటయ్య, పుల్లయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయికల్ లో కండ్ల కు గంతలు కట్టుకుని నిరసన తెలిపిన ఆశా వర్కర్లు

**ఏడవ రోజుకు చేరుకున్న ఆశా వర్కర్లు సమ్మె**

**ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి**



రాయికల్(ప్రశ్న న్యూస్) రాయికల్ పట్టణంలోని స్థానిక తాహాసిల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ (సి ఐ టి యు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది . కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు ఈ సందర్భం గా ఆశా వర్కర్లు మాట్లాడుతూ బస్తీ దవాఖానల్లో పని చేయాలని ఆశలకు ప్రభుత్వం చెప్తున్నది. ఇంత పని చేస్తున్న ఆశ వర్కర్ లకు కేవలం రూ. 9,750/-లు పారితోషికాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఇవి కూడ అందరికీ రావడం లేదు. ఒకవైపు పని భారం పెరిగింది. మరొకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ పరిస్థితిలో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. ఆశాల పారితోషికాలను రూ.18,000/- లకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని,రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఎ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.పి.ఎఫ్. ఇ.ఎస్.ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులుమరియుప్రమాద భీమా సౌకర్యం రూ.5 లక్షలు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాల న్నింటినీ వర్తింప చేయాలి. ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలనిమట్టిఖర్చులు రూ.50,000/-లు ఇవ్వాలని,పారితోషికం లేని అదనపు పనులు ఆశలతో చేయించ కూడదు. అని టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలి.టి.బి. లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలి. ఆశాలకు పని భారం తగ్గించి జాబ్ చార్ట్ విడుదల చేయాలి. 14. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి డిమాండ్ చేశారుకేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలి.32 రకాల రిజిష్టర్ లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని. . క్వాలిటీతో కూడిన 5 సం?రా ల పెండింగ్ యూని ఫామ్స్ వెంటనే ఇవ్వాలనీ ఆశాల కు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుంకపాక నీలిమ సుష్మ రజిత జలజ సరిత గొల్లవత్తిని వనిత,నల్ల రమ,కవిత,జక్కుల సుజాత,నీలిమ తదితరులు పాల్గొన్నారు

# శభాష్ ఆర్డీవో కిరణ్

# విజయసాయి రెడ్డీ ప్రశంసలు

- కిరణ్ మంచి పనులు చేస్తున్నావ్.
- ఇలాగే ముందుకు సాగు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అంటూ ప్రశంసలు
- అభివృద్ధినీ పరుగులు పెట్టించేందుకు రంగం సిద్ధం.
- తిరుపతి లో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డీ కలిసిన ఆర్డీవో కిరణ్ కుమార్.
- నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డీనీ కలిసిన ఆర్డీవో కిరణ్ కుమార్.
- కిరణ్ మంచి పనులు చేస్తున్నావ్. ఇలాగే ముందుకు సాగు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అంటూ
- విజయసాయి రెడ్డీ ప్రశంసలు
- తక్కువ సమయంలో మంచి ఆఫీసర్ గా పేరు తెచ్చుకున్నావ్ అంటూ వి పి ఆర్ ఆర్డీవో కు అభినందనలు.
- మల్లాం అభివృద్ధి పై ఆర్డీవో కిరణ్ కుమార్ ఫోకస్
- దివిపాళెం, చవట పాళెం గ్రామాల్లో రోడ్లు బాగుచేసేందుకు పైఆర్డీవో దృష్టి
- దివిపాళెం, చవట పాళెం గ్రామాలను కలిపే కల్వర్ట్ లు నిర్మాణం పై ఆర్డీవో చర్యలు.
- గూడూరు నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టెందుకు ఆర్డీవో ప్రణాళికలు సిద్ధం
- ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా క్షేత్రంలోకి ఆర్డీవో
- ఇప్పటికే ప్రజాధికారి గా పేరు తెచ్చుకొన్న ఆర్డీవో
- తక్కువ సమయంలో ప్రజలకు చేరువైన ఆర్డిఓ
- ప్రజలకు మేలు చేస్తే ఆర్డీవో అంతు తేల్చుతాం.. అంటూ ఆర్డీవో పై కక్ష సాధింపు చర్యలు
- ఆర్డీవో కిరణ్ కుమార్ పై ఇప్పటికి 200పిర్యాదులు
- డోంట్ కేర్ అంటున్న ఆర్డీవో కిరణ్ కుమార్
- అభివృద్ధిలో తగ్గేదేలా.అంటున్న ఆర్డీవో కిరణ్ కుమార్
- విమర్శకులకు అభివృద్దే సమాధానం అంటున్న ఆర్డీవో కిరణ్ కుమార్

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) గేరు మార్చండి- 175 సాధ్యమే అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్-రెండు కీలక టాస్క్ ల్లో ఒక్కటి నవరత్నాలు, రెండోది అభివృద్ధి సంక్షేమంతో ప్రజా క్షేత్రం లోకి వెళ్లాలంటూ సూచిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి స్ఫూర్తి తో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ గూడూరునియోజకవర్గం లో అభివృద్దే లక్ష్యంగాచేసుకొనిప్రజాక్షేత్రంలోకిదూసుకెళు ్తున్నారు. ఆర్డీవో చేస్తున్న అభివృద్ధి నీ అడ్డుకోవాలని రాజకీయ కుతంత్రాలు చేస్తూ అయన పై ఇప్పటికి 200పిర్యాదు లు చేసిన ఆర్డీవో మాత్రం అభివృద్ధి లో తగ్గేదేలా అంటూ గేర్ మర్చి తనదైన పంథాల్లో ముందుకు దూసుక్పోన్నారు.కొంతమంది నాయుకులు రాజకీయాల్లో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న ప్రజలకు చేరువకావడంలో విఫలం అవుతున్నారు. కానీ కిరణ్ కుమార్ ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన 8నెలల్లో గూడూరు నియోజకవర్గంలోని ప్రజలకు సొంత వ్యక్తి లా చేరువయ్యారు అంటే అయన చేసిన అభివృద్ధి, సంక్షేమం, పంచిన మంచి ఎలా ఉంటుందో ఇప్పటికే విమర్శకులకు అర్థం అయ్యి ఉంటుంది.బంతి నీ నెలకు కొడితే ఎంత వేగంగా పైకి లేస్తుందో అంతే వేగంగా ఆర్డీవో ప్రజలకు చేరువ అవ్వుతున్నారు అంటే అందులో ఎటువంటి సందేహం అక్కరలేదు.

**- రాజ్యసభ సభ్యులును కలిసిన ఆర్డీవో కిరణ్ కుమార్**

రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ శనివారం కలిశారు. నెల్లూరు లోని వేమిరెడ్డి స్వగృహనికి ఆర్డీవో చేరుకొని శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వి పి ఆర్ మాట్లాడుతూ ఆర్డీవో కిరణ్ కుమార్ తక్కువ సమయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు చేరువ కావడం అభినందనీయం అన్నారు. ఇలాగే మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆర్డీవో కు సూచించి అభినందనించారు.అనంతరం తిరుపతిలోని పర్చూన్ హెూటల్ లకు ఆర్డీవో కిరణ్ కుమార్ చేరుకొని రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డినీ మర్యాద పూర్వకం కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో తో విజయసాయి రెడ్డి పలు విషయాలు పై సుదీర్ఘంగా చర్చించారు. కిరణ్ మంచి పనులు చేస్తున్నావ్ ఎవ్వరు ఎన్ని విమర్శలు చేసిన నీ పని నీవు చేసుకుంటూ ముందుకు పోవాలని అనీ ఆర్డీవో కు విజయసాయి రెడ్డి సూచించారు. ఇలా ఇద్దరూ ఎంపీ లు ఆర్డీవో కిరణ్ కుమార్ చేస్తున్నమంచి పనులు గురుంచి అభినందించి ముందుకు సాగాలి అంటూ ఆశీర్వదిస్తుఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అంటూ ప్రశంసలు కురిపించడం చూస్తూ ఉంటే ఆర్డీవో పై వారికీ ఉన్న అభిమానం ఎలా ఉందొ అర్థం అవుతుంది.మల్లాం శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఆర్డీవో కృషి.మల్లాం అభివృద్ధి పై ఆర్డీవో కిరణ్ కుమార్ ఎక్కువ ఫోకస్ పెట్టారు.మల్లాంలో శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చుట్టూ ప్రక్కల ఆక్రమణలు తొలగించివైభవోపేతంగా మల్లాం శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగేందుకు ఆర్డీవో కృషి అభినందనీయం, ఆక్రమణల తొలగింపు తో చరిత్ర లో ఆర్డీవో పేరు సుస్థిరం గా నిలిచిపోయింది. ఇప్పుడు ఆర్డీవో మల్లాం గ్రామంమరియు దేవస్థానం అభివృద్ధి పై దృష్టి పెట్టి దేవస్థానం నుండి బజారు వరకు రోడ్లు విస్తీర్ణం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రోడ్డు కు ఇరువైపుల సిమెంట్ రోడ్డు వేయడం,డ్రైనేజీ కాలువలు నిర్మాణం , విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసిసర్కిల్ కూడలి లో సెంట్రల్ లైటింగ్ మరియు విద్యుత్ స్థంబాలకు లైట్లు, సౌండ్ సిష్టం ఏర్పాటు చేసి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ తీసుకోని వచ్చే విధంగా ఆర్డీవో ప్రణాళికలు సిద్ధం చేశారు.

**- ఆక్రమణల బాధితులకు అండగా ఆర్డీవో కిరణ్ కుమార్**



మల్లాం దేవస్థానం వద్ద ఆక్రమణల తొలగింపు లో నష్ట పోయిన వారికీ దుకాణాలు ఏర్పాటుపై ఆర్డీవో కిరణ్ కుమార్ చర్యలు చేపట్టారు. ఆక్రమణల తొలగింపు తో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్న నష్టపోయినా వారికీ దుకాణాలు ఏర్పాటు చేసి వారి కళ్లలో ఆనందం చూడాలి అప్పుడే బాగుంటుంది అనీ ఆర్డీవో చెప్పడం పై అయన మంచి తనం కనపడుతుంది.

**-కోట లో సెకండ్ పేస్ పనులు పై ఆర్డీవో దృష్టి**

కోట లో అడుగు పెట్టిన ఆర్డీవో కిరణ్ కుమార్ కోట్లాది రూపాయలు తో అభివృద్ధి పనులు చేపట్టి చరిత్ర సృష్టించారు.కోట లో పేస్ 1లో మిగిలిన పనులు కుడా పూర్తి చేసే విధంగా ఆర్డీవో చర్యలు చేపదుతున్నారు.
అదేవిధంగా గూడూరు మున్సిపల్ పరిధిలో ని దివిపాళెం, చవట పాళెం గ్రామాల్లో రోదు



బాగుచేసేందుకు పైఆర్డీవో దృష్టి పెట్టారు.దివిపాళెం, చవట పాళెం గ్రామాలను కలిపే కల్వర్ట్ లు నిర్మాణంకు తిరుపతి ఎంపీ గురుమూర్తి 16లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. అ నిధులతో కల్వర్ట్ లు నిర్మించేందుకు ఆర్డీవో చర్యలు చేపట్టారు.ఇలా గూడూరు నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టెందుకు ఆర్డీవో ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా క్షేత్రంలోకి వెళ్లుతున్నారు ఆర్డీవో కిరణ్ కుమార్. ఇప్పటికే ప్రజాధికారి గా ఆర్డీవో కిరణ్ కుమార్ సంపాదించుకొని అతి తక్కువ సమయంలో ప్రజలకు చేరువయ్యారు.

**- ఆర్డీవో కిరణ్ కుమార్ మాట చెప్పాడంటే చేస్తాడంతే.**

ఆర్డీవో కిరణ్ కుమార్ అతి తక్కువ సమయం లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువ య్యారు.ఆర్డీవో కు వచ్చే మంచి పేరు ను చూసి ఓర్వలేక కొంతమంది బురద జల్లేప్రయత్నం చేస్తున్నారు. ఆర్డీవో చేసే అభివృద్ధి నీ చూసి ఓర్వలేక అభివృద్ధి ని అభివృద్ధి నిరోదకులు అడ్డుకుంటూ ఆర్డీవో కిరణ్ కుమార్ పై ఇప్పటికి 200పిర్యాదులు చేయడం పై ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే కోట లో అభివృద్ధి నీ అడ్డుకోవడం తో కోట లో పనులు నిలిచిపోవడం తో కోట ప్రజలు అభివృద్ధిఅడ్డుకునేవారిపైఅగ్రహంవ్యక్తంచేస్తున్నారు.అభివృద్ధి పనులు చేస్తే మేము చేయాలి. లేకపోతే లేదు అంటూ ఆర్డీవో చేసే అభివృద్ధి కి ఆటంకం కలిగిస్తున్నారు.ప్రజలు ఇబ్బంది పడితే పడని మాకు ఏమిటి?ఆర్డీవో కి మంచి పేరు రాకూడదు అదే మా అజెండా అంటూ వారు అభివృద్ధి నిరోదకులుగా మారారు.అభివృద్ధి మాకు ఎందుకు డబ్బు లు ఇచ్చి ఓట్లు కొంటాంఎన్నాళు ్ళ అయినా.ఎన్నేళ్లు అయినా అభివృద్ధి మేమే చేయాలి.ఆర్డీవో ఎవరూ ప్రజలు ఇబ్బంది పడ్డ డోంట్ కేర్ కావాలంటే డబ్బులు ఇచ్చి ఓట్లు కొంటాం అంటూ అభివృద్ధికి అడ్డుపడే వారు మాట్లాడే మాటలు ఇవి,రోడ్లు గుంటలమయం గా ఉన్న అందులో పడి చచ్చిన మాకు అనవసరం.ఆర్డీవో రోడ్లు బాగు చేయకూడదు,ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బంది పడుతున్న ఆర్డీవో ఆక్రమణల తొలగింపు చేపట్ట కూడదు, మురికి గుంటలు గబ్బు కొడుతున్న ప్రజలు అంటున్నారు.గబ్బులోనే ఉండాలి.ఆర్డీవో డ్రైనేజీ కాలువలు కట్ట కూడదు ఎన్నేళ్ళు అయినా.ఎన్నాళ్ళు అయినా ప్రజలు ఓటు బ్యాంకు గా ఉండాలి, వాళ్లకు అభివృద్ధి చేయకూడదు, ప్రజలకు మేలు చేస్తే ఆర్డీవో అంతు తేల్చుతాం. అంటూ ఆర్డీవో పై కక్ష సాధింపు చర్యలు చేపట్టడంతో ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- భయపడదే లేదు. అభివృద్దే అజెండా :ఆర్డీవో**

విమర్శకుల మాటలకు, అభివృద్ధిని అడ్డుకొనే వారి కి బయపడేది లేదు,డోంట్ కేర్ అంటున్నారు ఆర్డీవో కిరణ్ కుమార్, అభివృద్ధి లో తగ్గేదిలే, అభివృద్ధి ని అడ్డుకొనే వారికీ అభివృద్దే సమాధానం చెబుతుంది అనీ ఆర్డీవో కిరణ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు మంచి చేయాలి అనీ వచ్చా, మంచి చేసి గూడూరు నియోజకవర్గం ను ఐకాన్ గా తీర్చి దిద్ది ప్రజలకు అంకితం చేస్తాను అనీ ఆర్డీవో చెప్పారు.

## బోయిన్ పల్లి మార్కెట్లో వందకిపైగా

# కిరాయి గుండెల్లో సైరన్ మోగింది

- పదేళ్లుగా మార్కెట్లో వ్యాపారం, ఆసాములు పూల్, ఆదాయం నీల్.
- అడ్వాన్స్ ఐదు, పది లక్షలు నలభై వేలు నుంచి లక్ష వరకు కిరాయి.
- బయట పద్దులు "50" లక్షలు పైమాటే, ఖాళీ అంటే పరలోకానికి దారి.
- షాపు యజమాని హెచ్చరికతో అస్తవ్యస్తంగా మారుతున్న కిరాయి బతుకులు.
- బహిరంగ మార్కెట్లో యాభై కోట్లు పైమాటే పద్దులు న్నాయి.
- గణేష్ లడ్డూ వేలం పాట లా కిరాయి దారుని నెల కిరాయి పైపైకి పోతుంది.
- కన్నీళ్లతో అదృష్టాన్ని ఎతుకుతుంటున్నారు.
- అదృక్ష ఆదుకో, లేకపోతే కుటుంబ అంతా రోడ్డు పాలు.





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ మోండా మార్కెట్ నుంచి విడిపోయిన తరువాత బోయిన్పల్లి మార్కెట్ యార్డు గా ఆవిర్భావించింది.నూట డెబ్బై ఐదు మంది కమిషన్ ఏజెంట్లు,"33"మంది గ్రేన్ మార్చెంట్స్ తో "23:08" గుంటల్లో విస్తరించిన మార్కెట్. సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ఎన్నికలు గత నలభై ఏళ్లుగా జరగకపోవడం అభివృద్ధి నోచుకోలేదు."40" ఏళ్ల పాపాన్ని కడుగాలని నడుం బిగించింది నూతనంగా కొలువు తీరిన అసోసియేషన్. గత కొన్ని సంవత్సరాలుగా యార్డులో ఎదురౌతున్న సమస్యల్ని రూపుమాపాలని కమిటీ ఏకమైంది.మొన్న సెక్యూరిటీ,నిన్న పార్కింగ్, ఈరోజు షాపుకు ఇద్దరే వ్యాపారం నిర్వహించాలి, యాజమాని, కిరాయి దారుడు. ఇలా ప్రతి దుకాణం ముందు ఏఎంసీ పేర్కొన్న తెల్లటి గీత లోపలే ఓనర్, కిరాయి దారుడు వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని అసోసియేషన్ పెద్దలు తీర్మానం చేశారు. ఇదంతా బాగుంది గతంలో ఈ కమిటీలో ఉన్న పెద్దలే సందు దొరికితే చాలు అడ్వాన్స్ కిరాయితో లెక్కకు మించి నల్గురు, ముగ్గురికి ఇచ్చారు. ఇప్పుడు ఉన్నప ళంగా షాపు యజమాని కిరాయి దారులను ఖాళీ చేయించేం దుకు రంగం సిద్ధం చేయండి ఎంతవరకు సమంజసంఅని ప్రశ్ని స్తున్నారు. ఒక్కొక్క కిరాయి దారుడు కనీసం ఐదేళ్లుగా బోయిన్పల్లి మార్కెట్లో కూరగాయల వ్యాపారం నిర్వహిస్తూ తనదైనశైలిలో రైతులతో సఖ్యంగా ఉంటూ బిజినెస్ ని పెంచుకున్నాడు, అదిగాక కిరాయి దారులు ఐదారేళ్లుగా నిరంతరం కష్టపడుతూ వారి లాభం "పద్దుల రూపంలో" ఖరీదు దారుల వద్ద ఉందని, హుటాహుటిన వ్యాపారం నిలిపేస్తే "మరణమే శరణ్యం" అంటున్నారు.మరి కొందరు రాజకీయ అండదండలతో, ఆర్థిక బలంతో మార్కెట్ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నారని విశ్వసనీయ సమాచారం.కానీ ఇదే విధంగా మార్కెట్ వ్యవహరిస్తే వందలకు పైగా ఉన్న కిరాయి దారులు,పదుల సంఖ్యలో మిగిలి పోతారు. గమ్మత్తేన విషయం ఏమిటంటే కొందరు మాత్రమే షాపులో వ్యాపారం నిర్వహిస్తున్నారు.మిగితా వాళ్ళు కిరాయికిస్తూ, తనకు వచ్చే పంట సంవత్సరంలో మూడు నెలల మాత్రమే మార్కెట్కి వస్తుంది, అప్పుడేవారి బిజినెస్.ఇలా ఏడాది పొడవునా తక్ పట్టి (పుస్తకం) పుల్ కావాలంటే కిరాయి దారులు తప్పని సరి పరిస్థితుల్లో షాపు యజమాని ఆధారపడుతున్నారు.

### వ్యవసాయ విశ్లేషకుల వివరణ..

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో అన్ని చిదంబర రహస్యాలే.ఏ అంశం తాకినా చాకిరేవు అంత పొడువు ఉంటుంది. ఉదాహరణకు ఈశాన్య రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా అప్పటి ఉవ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం మోండా నుంచి విడిపోయిన షాపు యజమానికి "ఓనర్ షిప్"వేసు లుబాటు కల్పించడం అగ్రికల్చరల్ మార్కెట్ చరిత్రలో నే మొట్టమొదటి విషయం. అలా"ఓనర్ షిప్"హక్కులు కల్పిస్తూ ,జారీ చేసిన లైసెన్ని ఇతరులకు విక్రయించడం నేరం! అలాగే కేటాయించిన దుకాణం యజమాని వ్యాపారం చేయలేని పరిస్థితిలో వారసులకు అధికారం అప్పజెప్పడం,అది వీలు కాని పక్షంలో అగ్రికల్చరల్ మార్కెటింగ్ శాఖ అధికారులకు లైసెన్స్ అప్పజెప్పుతే అప్పటి సబ్ రిజిస్ట్రేషన్ మార్కెట్ వ్యాల్యు తో లెక్క కట్టి సదరు కమీషన్ ఏజెంట్కి డబ్బులు చెల్లిస్తారు.అసలు ఏ ఒక్కటైనా"1966 వ్యవసాయ చట్టం ప్రకారం జరుగుతుందా ? అన్నిఅనుమానాలే ? బోయిన్పల్లి మార్కెట్లో గత కొన్నేళ్లుగా కిరాయి దారులు వ్యాపారం నిర్వహిస్తూ ఉన్నపళంగా తీసేయడం సరైన పద్దతి కాదని, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతరత్రా రాష్ట్రాల్లో ఉన్న రైతులు కిరాయి దారులకు పంటను తరలిస్తున్నారు. కానీ ఒక్క విషయం ఏమిటంటే కిరాయి దారులు మీద గేట్ ఎంట్రీ ఉండదు, కమిషన్ ఏజెంట్ కుసంబంధించిన షాపు నెంబర్ పై గేట్ ఎంట్రీ అవుతుంది.అందుకే కిరాయి దారులకు హక్కులు కలిగి ఉండరు కాబట్టి మానవత దృక్పథంతో మార్కెట్ పెద్దలు నిర్ణయాలు తీసుకోవాలని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### మార్కెట్ సెక్రటరీ వివరణ..

బోయిన్పల్లి మార్కెట్లో జరుగుతున్న పరిణామాలుఅసోసియేషన్ అంతర్గత విషయాలు.యార్డు అధికారులకు సంబందం లేదు.

# వయో వృద్ధులను గౌరవించుకోవాలి

## వృద్ధులకు బిడ్డలు అండగా ఉండాలి

- భవిష్యత్ తరాలకు వృద్ధుల అనుభవాలు నిఘంటువు లాంటివి
- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** వయోవృద్ధులకు తమ బిడ్డలు అండగా ఉండి వారిని గౌరవించి సన్మానించుకోవాల్సిన బాధ్యత విధిగా ఉండాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గూడూరు డివిజన్లోని సీనియర్ సిటిజన్లను ఆర్ డి ఓ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భారతీయ హిందూ సనాతన ధర్మం ప్రకారం పెద్దలను, వృద్ధులను గౌరవించుకోవాలన్నారు. వృద్ధుల అనుభవాలు భవిష్యత్ తరాలకు పునాది, నిఘంటువు లాంటివి అన్నారు.

ప్రతి ఒక్కరూ వృద్ధులు, తమ సంపుజ్జీవుల, తమకంటే చిన్నవారితో స్నేహాలు చేయాలని సూచించారు. వారు అనుభవాలు సమాజానికి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. బిడ్డలు బంగారం,అస్తి కోసం తమ తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మైంటేనెన్స్ యాక్ట్ ప్రకారం తల్లిదండ్రుల కు రక్షణ కల్పించి బిడ్డలకు నోటీసులు ఇచ్చి వారి ని జైలుకు పంపించే అవకాశం కూడా ఉందన్నారు. వృద్ధుల అనుభవాలు భవిష్యత్ తరాలకు నిఘంటువు లాంటివన్నారు.యువత సీనియర్ సిటిజన్ ఓటర్లను స్ఫూర్తిగా తీసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజామోదం పొందిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు తాసిల్దార్ లీలారాణి, ఆర్ ఐ చక్రి, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రాణాలు పోతున్న పట్టింపులేని జనాలు

- అంబులెన్స్ కు దారి ఇవ్వలేని ధర్పల్లి ట్రాఫిక్



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం ఎప్పుడు జరుగుతుందో ఎలా జరుగుతుందో తెలియదు. గాంధీ విగ్రహం దగ్గర నుండి నెహ్రూ విగ్రహం వరకు ఉన్న రోడ్డు రద్దీ చాలా ఉంటుంది దుకాణాల సముదాయాల ముందు షాపింగ్ చేసేవారు తమ బైకులను రోడ్డు మీద వదిలేసి వెళ్లడం మూలంగా అంబులెన్స్ కు దారి ఇవ్వలేని పరిస్థితిలో ఉంది ఆర్టీసీ బస్సులు ఈ బైకులు తమతమ హద్దుల్లో నడిస్తే ట్రాఫిక్ బాగుంటుంది జనాలు కనీసం అవగాహన లేకుండా ఉన్నారు. పోలీసులు ఒక కానిస్టేబుల్ని అక్కడ పెట్టి ట్రాఫిక్ తమ కంట్రోల్లో తీసుకోవాలని ప్రజలు అంటున్నారు. అయితే దీని పై వివరణ ఎస్సై వంశీకృష్ణ రెడ్డి నీ అడగా ఆయన మాట్లాడుతూ మాకు ఎవరైనా ట్రాఫిక్ ఉన్నట్టుగా సమాచారం ఇస్తే మేము కచ్చితంగా చర్య తీసుకుని ట్రాఫిక్ క్లియర్ చేస్తాం అది ఉదయం పూట కొద్దిగా ట్రాఫిక్ ఉంటుంది అయిన గాని ఎవరికి ఎలాంటి ఆపద కలిగిన మాకు తెలియజేస్తే మేము మీ సేవలో ఎప్పుడు ఉంటామని అన్నారు.

# అవినాశ్ పరుగు బంగారం

- ఆసియా క్రీడల్లో భారత్ కు మరో స్వర్ణం
- చైనాలోని హాంగ్ ఝౌ నగరంలో ఆసియా క్రీడలు
- కొనసాగుతున్న భారత్ పసిడి జోరు
- 3000 మీటర్ల పురుషుల స్టీపుల్ ఛేజ్ అంశంలో అవినాశ్ సేబుల్ కు స్వర్ణం
- ఆసియా క్రీడల రికార్డు స్థాపించిన భారత అథ్లెట్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆసియా క్రీడల్లో భారత్ పసిడి జోరు కొనసాగుతోంది. చైనాలోని హాంగ్ ఝౌ నగరంలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ అవినాశ్ కుమార్ సేబుల్ 3000 మీటర్ల పురుషుల స్టీపుల్ ఛేజ్ అంశంలో స్వర్ణం సాధించాడు. ఆసియా క్రీడల పురుషుల అథ్లెటిక్స్ విభాగంలో భారత్ కు ఇదే తొలి స్వర్ణం. ఆ ఘనత అవినాశ్ కు దక్కింది. 2010 ఆసియా క్రీడల్లో సుధా సింగ్ మహిళల విభాగంలో 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ లో స్వర్ణం నెగ్గింది. కాగా, ఇవాళ అవినాశ్ సేబుల్ 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ ను 8:19:60 నిమిషాల్లో పూర్తి చేసి ఆసియా క్రీడల రికార్డు నమోదు చేశాడు.అటు, పురుషుల షాట్ పుట్ ఈవెంట్ లోనూ భారత్ పసిడి పతకం కొల్లగొట్టింది. గత ఆసియా క్రీడల విజేత తేజిందర్ పాల్ సింగ్ తూర్ ఈసారి కూడా స్వర్ణం చేజిక్కించుకోవడం విశేషం. షాట్ పుట్ ను 20.36 మీటర్ల దూరం విసిరిన తేజిందర్ పాల్ భారత్ ఖాతాలో మరో బంగారు పతకాన్ని చేర్చాడు. ఈ రెండు పసిడి పతకాలతో భారత్ ఆసియా క్రీడల పతకాల పట్టికలో నాలుగో స్థానానికి ఎగబాకింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో 13 స్వర్ణాలు, 21 రజతాలు, 19 కాంస్యాలు సహా మొత్తం 53 పతకాలు ఉన్నాయి. ఈ జాబితాలో ఆతిథ్య చైనా 133 స్వర్ణాలతో అగ్రస్థానంలో ఉంది. చైనా ఖాతాలో మొత్తం 244 పతకాలు ఉన్నాయి. చైనా తర్వాత స్థానంలో కొరియా, జపాన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా 19వ రోజు టీడీపీ నిరసనలు

- స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్ట్
- చంద్రబాబు అరెస్ట్ అక్రమం అంటూ నినదించిన టీడీపీ శ్రేణులు
- చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేశారని ఆగ్రహం
- తక్షణమే విడుదల చేయాలని డిమాండ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ టీడీపీ శ్రేణుల ఆందోళనలు 19వ రోజూ కొనసాగాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయనను అన్యాయంగా అరెస్ట్ చేశారని టీడీపీ నేతలు, కార్యకర్తలు ముక్తకంఠంతో నినదించారు. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ శ్రేణుల నిరసనలను పలుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు. పెనమలూరు నియోజకవర్గం ఇంచార్జ్ బోడె ప్రసాద్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి రూరల్ పరిధిలోని నిడిమామిడి నుండి గంట్లమారెమ్మ వరకు పాదయాత్ర చేపట్టారు. నరసరావుపేటలో ఇంఛార్జ్ చదలవాడ అరవింద్ బాబు నేతృత్వంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టాయి. వినూత్నంగా చేతులకు సంకెళ్లు వేసుకొని నేతలు దీక్ష చేపట్టారు. మదనపల్లి నియోజకవర్గంలో దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి. నల్ల కండువాలతో, చేతులకు సంకెళ్ళతో నిరసన తెలిపారు. కర్నూలులో న్యాయవాదులు రిలే దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి కేఈ కృష్ణమూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు సంఘీభావం ప్రకటించారు. ఇక, 101 ఘటాలతో పాడేరు మోదకొండమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఘటాలతో మహిళలు భారీ ఊరేగింపు నిర్వహించారు. విశాఖ గాజువాక జంక్షన్లో పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పలమనేరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. పలమనేరు పట్టణంలోని గాంధీనగర్ హిందూ శ్మశాన వాటికలో రగిలే కాష్టంలా మండుతున్న కాగడాలను ఏర్పాటు చేసుకొని దాని ఎదుట బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో చెవిలో పూలు పెట్టుకొని, నల్ల కండువాలు వేసుకొని రిలే నిరాహారదీక్ష కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఈ దీక్షలో పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వెయ్యిమందికి పైగా టీడీపీ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాదయాత్రకు బయలుదేరిన ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును పోలీసులు అరెస్ట్ చేశారు. ర్యాలీలో టీడీపీ నేతలు కేఎస్ జవహర్, అరిమిల్లి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లాలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మహిళల నిరసనలో పాల్గొనేందుకు వెళుతుండగా పోలీసులు 14వ మైలు దగ్గర అడ్డుకున్నారు. దీంతో ఆయన రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. బందరు మండలంలోని కానూరు చింత కాలువలో జలదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588